# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

శనివారం, 23 నవంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## ఎనుముల కాదు.. 'ఎగవేతల' రేవంత్‌రెడ్డి: హరీష్‌రావు సెటైర్లు



ఖమ్మం జిల్లా: చింతకాని మండలంలోని మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, గంగుల కమలాకర్ పర్యటించారు. భూ వివాదంలో ఆత్మహత్యకు పాల్పడిన బోజెడ్ల ప్రభాకర్‌రావు కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం సభలో హరీష్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మార్పు వచ్చిందని.. అన్ని సంక్షేమ పథకాలు ఆగిపోయాయన్నారు. "కాంగ్రెస్ ప్రభుత్వం - 2లో



# గ్రీన్ ఫార్మా వెల్లువ

## 6 కంపెనీలు.. రూ.5,260 కోట్ల పెట్టుబడులు

- సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబుతో కంపెనీల ప్రతినిధుల భేటీ
- రాష్ట్ర ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకున్న పరిశ్రమలు
- 12,490 మందికి ఉద్యోగావకాశాలు
- ఇప్పటికే గుర్తించిన ఫార్మా సిటీలో స్థలాల కేటాయింపు
- నాలుగు నెలల్లో నిర్మాణ పనులు మొదలు

**హైదరాబాద్, నవంబర్ 22:** హైదరాబాద్‌కు ఫార్మా పెట్టు బడులు వెల్లువెత్తాయి. దేశంలో పేరొందిన ఎంఎస్ఎన్ గ్రూప్, లారస్ ల్యాబ్స్, గ్లాండ్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్, అరబిందో ఫార్మా, హెటిరో ల్యాబ్స్ కంపెనీలు తమ కార్యకలాపాల విస్తరణ మాత్రమే కాకుండా, కాలుష్య రహితంగా గ్రీన్ ఫార్మా యూనిట్లను ఏర్పాటుచేసేందుకు ముందుకొచ్చాయి. ఈ ఆరు కంపెనీలు కలిపి రూ.5,260 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ నూతన పెట్టుబడుల ద్వారా 12,490 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. శుక్రవారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో వివిధ ఫార్మా కంపెనీల ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఫార్మా కంపెనీల ప్రతినిధులు తమ పరిశ్రమల ఏర్పా టుకు సంబంధించిన ఎంవోయూలపై సంతకాలు చేశారు. ప్రభుత్వం గుర్తించిన ఫార్మా సిటీలో ఈ ఆరు కంపెనీలకు అవసరమైన - 2వ పేజీలో

## గడపగడపకూ 'ఏడాది విజయోత్సవాలు'

- ఈనెల 30న పాలమూరులో రైతు దినోత్సవ సభ
- డిసెంబర్ 7-9 వరకు హైదరాబాద్‌లో లేజర్ షో, కార్నివాల్, సాంస్కృతిక వేడుకలు
- ఉన్నతస్థాయి సమీక్షలో ప్రజాపాలన విజయోత్సవాల మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయాలు

**హైదరాబాద్:** రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలో అమలు చేసిన విప్లవాత్మక పథకాలు, సంక్షేమ కార్యక్రమాల వివరాలను గడపగడపకూ చేర్చాలని ప్రజాపాలన విజయోత్సవాల మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. ఈ విజయోత్సవాల్లో అన్ని శాఖలు భాగస్వాములు కావాలని అధికారులను ఆదేశించింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన శుక్రవారం సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ భేటీలో ఉపసంఘం సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితోపాటు సీఎస్ శాంతికుమారి, వివిధ శాఖల కార్యదర్శులు, సీఎంవో అధికారులు పాల్గొన్నారు. వచ్చే నెల 9వ తేదీ వరకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులకు దిశానిర్దేశం చేసింది. డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ వివిధ శాఖల పరిధిలో అమలైన పథకాలు, కార్యక్రమాల



గురించి ఆయా శాఖలు ప్రజలకు వివరించాలని సూచించారు. ఇందుకోసం సోషల్ మీడియా సహా అన్ని మాధ్యమాలను ఉపయోగించుకోవాలని కోరారు. విజయోత్సవాల్లో - 2వ పేజీలో

## ఆస్పత్రుల్లో ఔషధ కొరత ఉండొద్దు

- ఎప్పటికప్పుడు సమకూర్చుకోవాలి
- ఔషధాల సప్లై మొత్తం ఆన్‌లైన్ చేయాలి
- వారంలోగా 22 సెంట్రల్ మెడిసిన్ స్టోర్లు
- ఫుడ్‌సేఫ్టీపై తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు
- ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్:** ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఔషధాల కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. సర్కారు ఆస్పత్రుల కోసం కొనుగోలు చేసే మెడిసిన్ ఇండెంట్ నుంచి అవి రోగి కి చేరేవరకు పూర్తి సమాచారం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. సప్లై చైన్ మేనేజ్‌మెంట్‌ను మూడు దశలుగా విభజించి, ప్రతి దశకు ఒక అధికారిని బాధ్యులుగా నియమించాలని తెలిపారు. సెంట్రల్ మెడికల్ స్టోర్లు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఫార్మసీల బలోపేతం, ఫుడ్ సేఫ్టీ అంశాలపై ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో శుక్ర వారం మంత్రి సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన - 2వ పేజీలో



## ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరి హత్య


### గొడ్డళ్లతో నరికి చంపిన మావోయిస్టులు

- మృతదేహాలతో ఆదివాసీ సంఘాల నేతలు, గిరిజనుల ఆందోళన
- మృతుల్లో ఒకరు పంచాయతీ కార్యదర్శి
- ములుగు జిల్లాలో ఘటన

**వాజేడు:** పోలీసులకు తమ సమాచారం ఇస్తున్నారనే నెపంతో మావోయిస్టులు గురువారం రాత్రి ఇద్దరు గిరిజనులను గొడ్డళ్లతో నరికి దారుణంగా హత్య చేశారు. ములుగు జిల్లా వాజేడు పోలీసు స్టేషన్‌కు సుమారు అరకిలో మీటరు దూరంలోనే ఈ ఘటన చోటు చేసుకుంది. వాజేడు మండల పరిధి బాలలక్ష్మీపురం (పెనుగోలు కాలనీ) గ్రామంలో గురువారం రాత్రి 11 గంటల సమయంలో ఉయిక అర్జున్ (38) ఇంటికి ముగ్గురు మావోయిస్టులు వచ్చారు. వారు అర్జున్‌ను ఇంటి నుంచి బయటకు తీసుకువచ్చి ఆరుబయట గొడ్డళ్లతో నరికారు. అదే సమయంలో మరో ముగ్గురు మావోయిస్టులు ఉయిక రమేశ్ (38) ఇంటికి వెళ్లి మంచంపై పడుకున్న రమేశ్‌ను గొడ్డళ్లతో నరికి వెళ్లిపోయారు. రమేశ్ కొన ఊపిరితో ఉండగా స్థానికులు - 2వ పేజీలో

## నిర్ణయం స్పీకర్‌దే

- ఎమ్మెల్యేల ఫిరాయింపులపై తేల్చిచెప్పిన హైకోర్టు
- తగిన సమయంలో స్పీకర్ తప్పకుండా నిర్ణయం తీసుకోవాలి
- ఫిరాయింపుల చట్టాన్ని, అసెంబ్లీ కాల పరిమితిని దృష్టిలో ఉంచుకోవాలి
- 10వ షెడ్యూల్ ప్రకారం ట్రిబ్యునల్ చైర్మన్‌గా విధులు నిర్వహించాలి
- సింగిల్ జడ్జి తీర్పును కొట్టేసిన సీజే ధర్మాసనం



**హైదరాబాద్:** పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాల్సింది స్పీకరేనని హైకోర్టు స్పష్టం చేసింది. 'రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం ట్రిబ్యునల్ చైర్మన్‌గా ఇచ్చిన అధికారాల మేరకు విధులు నిర్వహించాలి. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని దృష్టిలో ఉంచుకుని అనర్హత పిటిషన్లపై తగిన సమయంలో (రీజనబుల్ టైమ్) తప్పకుండా నిర్ణయం తీసుకోవాలి..' అని స్పష్టం చేసింది. ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో ఉంచుకోవాలని సూచించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును కొట్టేసింది. తద్వారా స్పీకర్ ముందు పిటిషన్లు పెండింగ్‌లో ఉండగా కోర్టులు జోక్యం చేసుకోలేవని తేల్చిచెప్పింది. స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి కడియం శ్రీహరి, కొత్తగూడెం నుంచి తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్‌లో చేరడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే - 2వ పేజీలో

## బీసీలకు రిజర్వేషన్లు పెంచి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

### త్వరలో డెడికేటెడ్ కమిషన్‌కు తెలంగాణ జాగృతి నివేదిక

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, నవంబర్ 22:** కులగణ నను పకడ్బందీగా చేసి బీసీలకు రిజర్వే షన్లు పెంచి కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమి షన్‌కు నివేదిక అందించాలని - 2వ పేజీలో





## 'ది సబర్మతి రిపోర్ట్' సినిమాకు ట్యాక్స్ మినహాయించాలి

**హైదరాబాద్:** కాంగ్రెస్ చరిత్రను కనుమరుగు చేస్తోందని, 'ది సబర్మతి రిపోర్ట్' సినిమాకు ట్యాక్స్ మినహాయింపు ఇవ్వాలని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ? చేశారు. శుక్రవారం (నవంబర్22) హైదరాబాద్ జీవీకేమాల్‌లో 'ది సబర్మతి రిపోర్ట్' మూవీని బండి సంజయ్ పలువురితో కలిసి వీక్షించారు. 'కాంగ్రెస్ కుట్రలను బట్టబయలు చేసిన సినిమా ఇది. ఒక వర్గానికి కొమ్ము కాస్తూ కాంగ్రెస్ చరిత్రను కనుమరుగు చేస్తూనే ఉంది. క్రికెట్‌లో పాకిస్తాన్ గెలిస్తే ఇండియాలో సంబరాలు చేసుకునే వాళ్లను ఏమనాలి?ఇండియా గెలవొద్దని కోరుకునే వాళ్లను ఏమనాలి? ఇప్పటికీ మినీ పాకిస్తాన్,మినీ బంగ్లాదేశ్,మినీ ఆఫ్ఘనిస్తాన్ బస్తీలున్నాయి. సమాజంలో ఇకనైనా మార్పు రావాలి. సబర్మతి వంటి సినిమాలు మరెన్నో రావాలి. ప్రతి ఒక్కరూ ఈ సినిమాను చూడాలి. కాంగ్రెస్ కార్యకర్తలంతా ఈ సినిమా చూసి వాస్తవాలు తెలుసుకోవాలి'అని బండిసంజయ్ హితవు పలికారు.

# గడపగడపకూ 'ఏడాది విజయోత్సవాలు'

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా ఈ నెల 30న మహబూబ్‌నగర్‌లో రైతు దినోత్సవంతోపాటు సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మరోవైపు డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్ వేదికగా లేజర్ షో, కార్నివాల్‌తోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు.

**మహిళలను చైతన్యవంతులను చేయాలి: మంత్రి ఉత్తమ్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక మహిళల అభ్యున్నతి కోసం చేపట్టిన 70 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు సున్నా వడ్డీ పథకం, బ్యాంకు లింకేజీల కల్పన, సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ తదితర పథకాల గురించి మహిళలందరికీ తెలియజేయాలని మంత్రి ఉత్తమ్ అధికారులకు సూచించారు.
మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అన్ని ఆర్టీసీ బస్సులపై ప్రజా ప్రభుత్వ పాలన విజయాలను తెలియజేసేలా ప్రకటనలు తయారు చేయాలన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ పరిధి పెంపు, ఇందిరమ్మ ఇళ్లు, ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల ఏర్పాటుపై పాఠశాల స్థాయి విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు.

**సీఎం చేతుల మీదుగా ఆరు పాలసీల విడుదలకు ఏర్పాట్లు: సీఎస్**

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నర్సింగ్, పారా మెడికల్ కళాశాలలు, 200 విద్యుత్ సబ్‌స్టేషన్లు ప్రారంభిస్తున్నామని.. 9,007 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని సీఎస్ శాంతికుమారి తెలిపారు. అలాగే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆరు ప్రధాన పాలసీలను విడుదల చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

# గ్రీన్ ఫార్మా వెల్లువ

(మొదటి పేజీ తరువాయి)

స్థలాన్ని కేటాయించనున్నారు. నాలుగు నెలల్లో ఫార్మా కంపెనీలు తమ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. ఆయా కంపెనీలు తమ యూని ట్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఆదేశించారు.
**ఎంవోయూల ప్రకారం ఆరు కంపెనీలు ఏర్పాటు చేసే యూనిట్లు ఇవే..:** ఎంఎస్ఎన్ లాబోరేటరీ సంస్థ తమ మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌తో పాటు ఆర్‌అండ్‌డీ సెంటర్‌ను నెలకొల్పనుంది. లారస్ ల్యాబ్స్, అరబిందో సంస్థలు ఫార్మా ఫార్ములేషన్ యూనిట్లు ఏర్పాటు చేస్తాయి.గ్లాండ్ పార్మా సంస్థ ఆర్‌అండ్‌డీ సెంటర్, ఇంజక్టబుల్స్, డ్రగ్ సబ్బన్స్ మాన్యుఫాక్చర్ యూనిట్లను స్థాపించనుంది. డాక్టర్ రెడ్డీస్ లాబ్స్ ఇంజెక్టబుల్, బయో సిమిలర్ల యూనిట్ ఏర్పాటు చేయనుంది.హెటిరో ల్యాబ్స్ ఫినిషిడ్ డోస్, ఇంజక్టబుల్ తయారీ పరిశ్రమను స్థాపించనుంది. ఈ సమావేశంలో డాక్టర్ రెడ్డీ ల్యాబ్స్ డైరెక్టర్ సతీష్ రెడ్డి, లారస్ ల్యాబ్స్ ఈడీ వీవీ రవికుమార్, గ్లాండ్ ఫార్మా సీఈవో శ్రీనివాస్, ఎంఎస్ ల్యాబ్స్ సీఎండీ ఎంఎస్ఎన్ రెడ్డి, అరబిందో డైరెక్టర్ మదన్‌మోహన్ రెడ్డి, హెటిరో గ్రూప్ ఎండీ బి.వంశీకృష్ణ, టీఎస్ఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆస్పత్రుల్లో ఔషధ కొరత ఉండొద్దు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పాటు చేస్తు న్న 22 సెంట్రల్ మెడిసిన్ స్టోర్ల పనులను వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 'ఈ ఔషధి'పోర్టల్ వినియోగంపై ఫార్మసిస్టులకు వర్క్‌షాపు నిర్వహించాలని సూచించారు. అవసరమై న ఔషధాల కోసం టీజీఎంఎస్ఐడీసీకి సకాలంలో ఇండెంట్ పెట్టాలని ఆదేశించారు. ఆస్పత్రు ల్లోని ఫార్మసీల్లో ఏయే ఔషధాలు అందుబాటు లో ఉన్నాయనేది ప్రజలు తెలుసుకొనేలా అక్కడ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా ల్లో మందుల సరఫరాకు డిప్యూటీ డీఎంహెచ్‌వోలను ఇన్‌చార్జీలుగా నియమించాలని ఆదేశించారు.

**ఫుడ్ సేఫ్టీపై తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి**

ఫుడ్‌సేఫ్టీలో హైదరాబాద్ నగరం దేశంలోనే చిట్టచి వరి స్థానంలో ఉందని జరుగుతున్న ప్రచారంపై మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. 2022 నాటి డేటా తో కొందరు ఇప్పుడు తప్పుడు ప్రచారం చేస్తున్నా రని ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలపటంతో.. ఫుడ్ సేఫ్టీ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. నెల రోజుల్లో 5 కొత్త మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఈ ఏడాది ఇప్పటివరకు 4,366 హోటళ్లు, హాస్టళ్లు, స్ట్రీట్‌ఫుడ్ స్టాల్స్‌ను అధికారులు తనిఖీ చేశారని, నిబంధనలు పాటించని 566 సంస్థలపై కేసులు నమోదు చేయడంతో పాటు, రూ.66 లక్షల జరిమానా విధించామ ని తెలిపారు. ఈ సమావేశంలో ఆరోగ్య శాఖ కార్య దర్శి క్రిస్టినా, ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ వాణి, వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్, పబ్లిక్ హెల్త్ విభాగం అడిషనల్ డైరెక్టర్ అమర్‌సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎనుముల కాదు.. 'ఎగవేతల' రేవంత్‌రెడ్డి: హరీష్‌రావు సెటైర్లు


(మొదటి పేజీ తరువాయి)

మహిళలను మోసం చేసింది. ఆరు లక్షల తులాల బంగారం కళ్యాణలక్ష్మీకి బాకీ పడింది. భద్రాద్రి రాములోరి సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదు. పాలకుడే మాట తప్పితే.. ప్రజలకు అన్యాయం జరుగుతుంది. యాదాద్రి లక్ష్మి నరసింహస్వామిని దర్శించుకుని ఈ ముఖ్యమంత్రికి మంచి బుద్ధి ప్రసాదించమని కోరుకున్నా.. కాంగ్రెస్‌లో పనిచేసేది తక్కువ.. లొల్లి మాత్రం ఎక్కువ" అంటూ హరీష్‌రావు ఎద్దేవా చేశారు. "ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఇంటింటికి బాండ్ పేపర్ ఇచ్చారు.. అమలు చేశారా?. ఏడాది పాలనలో ఆత్మ విమర్శలు చేసుకొని ప్రజలకు క్షమాపణ చెప్పాలి. కరోనా కష్టకాలంలో కూడా రైతులకు కేసీఆర్ రైతుబంధు ఇచ్చారు. ఏ ఒక్క హామీ అమలు చేయని మోసపూరిత పార్టీ కాంగ్రెస్. ముఖ్యమంత్రి పేరు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి." అంటూ హరీష్‌రావు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "లచ్చుగూడెంలో విద్యుత్ షాక్‌తో మరణించిన ప్రసాద్ అనే రైతుకు ఎక్స్‌గ్రేషియా అడిగినందుకు అక్రమ కేసులు బనాయించారు. అక్రమంగా బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు కేసు పెడితే.. వడ్డీతో సహా చెల్లిస్తాం. ఆరు గ్యారంటీలు అమలు చేసేలా కాంగ్రెస్ పార్టీ మెడలు వంచైనా పనిచేపిస్తాం. అధికారం చేపట్టిన దగ్గర నుంచి అవ్వతాతలకు 4 వేల పెన్షన్ ఇవ్వాల్సిందే" అని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

# నిర్ణయం స్పీకర్‌దే

(మొదటి పేజీ తరువాయి)

కేపీ వివేకానంద్, ఖైరతాబాద్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పిటిషన్లు దాఖలు వేశారు. అలాగే దానంను అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించినా స్పీకర్ సమయం ఇవ్వడం లేదంటూ బీజేపీ శాసనసభా పక్ష నేత మహేశ్వర్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన సింగిల్ జడ్జి.. అనర్హత పిటిషన్ల విచారణకు నాలుగు వారాల్లో షెడ్యూల్ ఖరారు చేయాలని సెప్టెంబర్ 9న తీర్పునిచ్చారు. ఆ ఉత్తర్వులను రద్దు చేయాలని అసెంబ్లీ కార్యదర్శి హైకోర్టును ఆశ్రయించారు. ఈ అప్పీళ్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాస్‌రావు ధర్మాసనం శుక్రవారం తీర్పు వెలువరించింది.



**ఇరుపక్షాల వాదనలు ఇలా..**

'స్పీకర్ తన ముందున్న పిటిషన్లపై నిర్ణయం వెలువరించిన తర్వాత కోర్టులు న్యాయ సమీక్ష జరపొచ్చు. అయితే అది కూడా చాలా స్వల్పమే. కానీ స్పీకర్ ఇంకా నిర్ణయం తీసుకోక ముందు కోర్టులు ఆయనపై ఒత్తిడి తేలేవు. సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం రాజ్యాంగ అధిపతి అయిన స్పీకర్ విధుల్లో కోర్టుల జోక్యం అతి స్వల్పం. తన ముందున్న అంశాలపై నిర్ణయం తీసుకునే అధికారం, స్వేచ్ఛ ఆయనకు ఉంటుంది. స్పీకర్ నిర్ణయాల్లో జోక్యం చేసుకోలేమని గతంలో ఎర్రబెల్లి దయాకర్ పిటిషన్‌లో ఇదే హైకోర్టు స్పష్టం చేసింది..'అని ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి, న్యాయ శాఖ ముఖ్య కార్యదర్శి తరపున రవీంద్ర శ్రీవాస్తవ, ఫిరాయింపు ఎమ్మెల్యేల తరపున న్యాయవాదులు శ్రీరఘురాం, మయూర్‌రెడ్డి, జంధ్యాల రవిశంకర్ వాదించారు. అయితే 'పదవ షెడ్యూల్‌ను ఉల్లంఘించిన వ్యక్తులను అనర్హులుగా ప్రకటించాలనే రాజ్యాంగ లక్ష్యానికి కట్టుబడి ఉండాలంటే, ఫిర్యాదు చేసిన తేదీ నుంచి మూడు నెలల వ్యవధిలో స్పీకర్ ముందున్న అనర్హత పిటిషన్లపై తప్పనిసరిగా నిర్ణయం తీసుకోవాలి. సాధారణంగా లోక్‌సభ, శాసనసభల జీవితకాలం ఐదేళ్లు మాత్రమే. కాబట్టి ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత సమయంలో తీర్పు వెలువరించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఇక్కడ 8 నెలలైనా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై అప్పీళ్లు దాఖలు చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదు..'అని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తరపు న్యాయవాది గండ్ర మోహన్‌రావు, బీజేపీ తనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తరపు న్యాయవాది జె.ప్రభాకర్ వాదనలు వినిపించారు.

**పలు తీర్పులు ప్రస్తావించిన ధర్మాసనం**

సెప్టెంబర్ 30న అప్పీళ్లు దాఖలైన నాటి నుంచి ఇరుపక్షాల తరఫున సుదీర్ఘ వాదనలు విన్న సీజే ధర్మాసనం ఈ నెల 12న తీర్పు రిజర్వు చేసింది. ఎర్రబెల్లి దయాకర్‌రావు వర్సెస్ తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎస్ఏ సంపత్‌కుమార్ వర్సెస్ కాలే యాదయ్య, కీష మ్ మేఘచంద్ర సింగ్ వర్సెస్ స్పీకర్, మణిపూర్ లెజిస్లేటివ్ అసెంబ్లీ, రాజేంద్రసింగ్ రాణా, కిహోటో హెూ లోహన్ సహా పలు కేసుల్లో తీర్పులను శుక్రవారం తీర్పు వెల్లడి సందర్భంగా సీజే ధర్మాసనం ప్రస్తావించింది. సుప్రీంకోర్టు పలు కేసుల విచారణ సందర్భంగా స్పీకర్ తగిన(రీజనబుల్) సమయంలో నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్న విషయాన్ని నొక్కి చెప్పింది. 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడానికి తగిన అధికారం స్పీకర్‌కు రాజ్యాంగం కల్పించిందని పేర్కొంది.

# ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరి హత్య

(మొదటి పేజీ తరువాయి)

ఏటూరునాగారం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యం చేస్తుండగానే అతను చనిపోయాడు. పేరూ రు పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న రమేశ్‌కు భార్య రాంబాయి, ఒక కూతురు, ఇద్దరు కొడుకులు ఉండగా, అర్జున్‌కు భార్య సావిత్రి, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. మృతులిద్దరూ వరుసకు అన్నదమ్ములు. మృతదేహాలను ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పశువులు కాయడానికి అడవుల్లోకి వస్తున్న అర్జున్ తమ దళాల సమాచారాన్ని పోలీసులకు చేరవేస్తున్నాడని, ఇతనితోపాటే ఉయిక రమేశ్ కూడా పోలీసులకు తమ సమాచారం ఇస్తున్నాడని వాజేడు, వెంకటాపురం ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరుతో ఘటనాస్థలంలో వదిలిన రెండు లేఖల్లో మావోయిస్టులు పేర్కొన్నారు.
**అమాయకులను హత్య చేశారు:** ఇన్‌ఫార్మర్ నెపంతో మావోయిస్టులు హత్య చేసిన ఉయిక రమేశ్, ఉయిక అర్జున్ కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం రాత్రి వాజేడు మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాలు, గిరిజనులు, గ్రామ పంచాయతీ సిబ్బంది రాస్తారోకో నిర్వహించారు. ఆసుపత్రి నుంచి మృతదేహాలను తీసుకు వచ్చిన అంబులెన్స్‌ను అడ్డుగా పెట్టి పెనుగోలు కాలనీకి వెళ్లే దారి వద్ద వాజేడు, వెంకటాపురం(కె) రహదారిపై ధర్నాకు దిగారు. ఇన్‌ఫార్మర్ ముద్ర వేసి అమాయక గిరిజనులను మావోయిస్టులు అన్యాయంగా చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. రమేశ్ భార్యకు నెలరోజుల్లో ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా చూడటంతో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల ఆర్థిక సాయాన్ని అందిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కాగా, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావు ఏటూరునాగారం ఆసుపత్రిలో మృతదేహాలను పరిశీలించారు.

# బీసీలకు రిజర్వేషన్లు పెంచి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ జాగృతి నిర్ణయించినట్లు తెలిపారు. త్వరలో కులగణన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వర్లుకు నివేదిక అందిం చనున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం తన నివాసంలో తెలంగాణ జాగృతి ముఖ్యకా ర్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో సరైన ప్రాధాన్యత దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో అంతరాలను రూపుమాపడానికి, బలహీన వర్గాలను మరింతపైకి తీసుకరావడానికి ప్రభుత్వాలు కృషి చేయాలని డి మాండ్ చేశారు. బీసీలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్లు పెంచాల్సిందేనని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుల సర్వేను నామమాత్రంగా కాకుండా పకడ్బందీగా చేయాలన్నారు.

# రెడ్ కార్పెట్ వేశారు X గుంటభూమి ఇవ్వలే

- కాంగ్రెస్ ఢిల్లీ పెద్దలు అదానీని అరెస్ట్ చేయాలంటారు..
- తెలంగాణలో మాత్రం సీఎం పెట్టుబడులు ఆహ్వానిస్తారు
- అదానీ అవినీతిపరుడైతే సీఎం నీతిపరుడెలా అవుతారు?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, నవంబర్ 22:** అదానీ అక్రమాలపై ఆయనను అరెస్ట్ చేయాలని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేస్తుంటే, తెలం గాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రెడ్ కార్పెట్ వేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. అదానీతో దేశానికి హాని జరుగుతుందని అగ్రనేతలు గగ్గోలు పెడుతుంటే, ఆయన పెట్టుబడులతో తెలంగాణకు ఎలా మేలు జరుగుతోందో చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశం లో కేటీఆర్ మాట్లాడారు. సీఎం రేవంత్‌కు చిత్తశుద్ధి ఉంటే అదానీతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఢిల్లీలో ఒక విధంగా, గల్లీ లో మరో విధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కెన్యా వంటి దేశాలే ఒప్పందాలు రద్దు చేసుకున్నాయని, సీఎం రేవంత రెడ్డి ఎందుకు రద్దు చేసుకోలేకపోతున్నారని నిలదీశారు. అదానీతో తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలపై ఇక్కడి బీజేపీ వైఖరి ఏంటో తెలియజేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ నేతలు నోరు మెదపడం లేదంటేనే ఈ వ్యవహారంలో బీజేపీ, కాంగ్రెస్‌ల వైఖరి బట్టబయలవుతున్నదని స్పష్టం చేశారు. ఈ విషయంపై ప్రధాని మోదీ, బీజేపీ అగ్రనేత అమిత్‌షా, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అదానీపై కేసు పెట్టాలని, జేపీసీ వేయాలనే డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రధాని మోదీ నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. అమెరికా కోర్టు అదానీ లంచాలు ఇచ్చిన ఉదంతాన్ని వెల్లడించిందన్నారు. అదానీ అవినీతిపరుడైతే సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు అవినీతిపరుడు కాకుండా పోతారని ప్రశించారు. గతంలో హిండెన్ బర్గ్ సంస్థ కూడా అవకతవకలను ప్రపంచానికి చెప్పిందన్నారు. అదానీ అంశం కారణంగా భారత్ ప్రతిష్ఠ అంతర్జాతీయంగా మసకబారిందని అభిప్రా యపడ్డారు. రాష్ట్రప్రభుత్వం అదానీతో రూ. 12,400 కోట్ల విలువైన ఒప్పందాలు చేసు కుందని, వాటిలో రూ.5 వేల కోట్లు గ్రీన్ ఎనర్జీ, రూ. 5 వేల కోట్లు డేటా సెంటర్, సిమెంట్ పరిశ్రమలకు ఒప్పందాలు ఉన్నా యన్నారు. డిస్కంలను సైతం అప్పగించేం దుకు సర్కార్ పాత బస్తీలో కరెంటు బిల్లుల వసూళ్ల డ్రామా చేసిందని, రామన్నపేటలో సిమెంట్ పరిశ్రమ వద్దని ప్రజలు వ్యతిరేకి స్తున్నా పట్టించుకోలేదని గుర్తుచేశారు. ఇప్పుడా సిమెంట్ ఫ్యాక్టరీ కారణంగా మూసీ కలుషితమవుతున్నదని మండిపడ్డారు.

అదానీ స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్ల విరాళం ఇచ్చారని, అదానీ తన వ్యాపారం కోసం ఏమైనా చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ కాంగ్రెస్ హైక మాండ్ చూసీచూడనట్లు వ్యవహరిస్తునదని ధ్వజమెత్తారు. చిన్న కార్పొరేషన్ పదవికి కూడా లోకల్ నాయకత్వానికి హైకమాండ్ అనుమతి కావాలని, అలాంటిది అదానీతో ఒప్పందాలకు పార్టీ పెద్దల అనుమతి ఎలా వచ్చిందని ప్రశ్నించారు. అదానీతో ఒప్పందాలపై ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల కూడా తెలంగాణ ప్రభుత్వం పునసమీక్షించాలని కోరారని గుర్తు చేశారు. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై స్పీకర్ ప్రసాదరావు పట్టించుకోకుంటే, తాము ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొన్నారు.

**మూసీ ముడుపుల కోసం సీఎం రేవంత్ ఆరాటం**

గురుకుల విద్యార్థులు పట్టెడన్నం కోసం పోరాటం చేస్తుంటే, సీఎం రేవంత్ మాత్రం మూసీ ప్రక్షాళనలో ముడుపుల కోసం ఆరాట పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం 'ఎక్స్'లో మండిపడ్డారు.


- అవినీతి ఆరోపణలు నిజమని తేలితే అదానీ పెట్టుబడులపై పునరాలోచిస్తాం
- ఇద్దరు ముగ్గురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్, నవంబర్ 22:** తెలంగాణ ప్రభుత్వం అదానీకి రాష్ట్రంలో గుంట భూమి కూడా ఇవ్వలేదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. అదానీపై అవినీతి ఆరోపణలు నిరూపణ అయితే ఆయన పెట్టుబడులపై పునరా లోచిస్తామని తేల్చిచెప్పారు. పార్లమెంటరీ కమిటీ నివేదిక ప్రకారం ముందుకు వెళ్తామన్నారు. అదానీ అవినీతి గురించి తమ నేత రాహుల్ మాటే తమ మాట అని చెప్పారు. చట్టానికి లోబడే సర్కార్ వ్యాపారాలను అనుమతిస్తుంద న్నారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో శుక్రవారం ఎంపీలు సురేష్ షెట్కార్, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చట్ట రీత్యా వ్యాపారాలు చేసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. అదానీ కంపెనీ స్కిల్ యూనివర్సిటీకి అదానీ రూ. 100 కోట్ల విరాళం ఇచ్చారని కొం దరు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని, ఆ కంపెనీ సీఎం రేవంత్ జేబులోకి ఇవ్వలేదని స్పష్టం చేశారు. అది కేవలం ప్రజావసరాలకు ఇచ్చిన విరాళమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రూ.50 కోట్ల విరాళ మిచ్చినా ప్రభుత్వం స్వీకరిస్తుందన్నారు. బీఆర్ఎస్ నుంచి త్వరలో భారీగా కాంగ్రెస్‌లోకి చేరికలు ఉంటాయన్నారు. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి తిరుగుతున్న ఇద్దరు, ముగ్గురు ఎమ్మెల్యేలు కూడా తమతో టచ్‌లో ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపులపై అసెంబ్లీ స్పీకర్ తన అధికారాన్ని ఉపయోగించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటారన్నారు. బీఆర్ఎస్ ఈ విషయంలో సుప్రీం కోర్టును ఆశ్రయించినా తమకే న్యాయం జరుగుతుందన్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తున్నారని తెలిపారు. అవినీతి అక్రమాల విషయమై సెబీ చైర్మన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ తొలగించాల్సి ఉందని, కానీ మోదీ ఎందుకు ఆ పనిచేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చట్టరీత్యా వ్యాపారం చేసుకుంటే రాష్ట్రప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. పేద ప్రజల అభ్యున్నతే తమ ప్రభుత్వ నిర్ణయమన్నారు. అదానీపై ఆరోపణలపై తమ పార్టీ జేపీసీ వేయాలని కోరుతుదన్నదని, జేపీసీ ఏర్పాటై నిష్పక్షపాతంగా విచారణ జరిగితే మోదీ ప్రధాని పదవి నుంచి తప్పుకోవాల్సి వస్తుందని అభిప్రాయపడ్డారు. అదానీ అవినీతి గురించి గతంలోనూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ నొక్కి చెప్పారని, కానీ.. ఎవరూ నాడు స్పందించలేదన్నారు. దేశంలో ఇంత దోపిడీ జరుగుతుంటే ప్రధాని మోదీ ఎందుకు కళ్లు మూసుకున్నారో తెలియడం లేదని విస్మయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అదానీని తక్షణం అరెస్టు చేయించాలని డిమాండ్ చేశారు. మోదీ అధికారంలోకి వచ్చాక అదానీ, అంబానీ ఆస్తులు వేల కోట్లకు పెరిగాయన్నారు. దేశంలో ఈడీ, సీబీఐ, ఈడీలు ప్రధాని మోదీ గుప్పెట్లో పని చేస్తున్నాయని ఆరోపించారు. 90 శాతం ఏజెన్సీ తనిఖీలు ప్రతిపక్ష నేతలపైనే జరిగాయని గుర్తుచేశారు. సమావేశంలో కాంగ్రెస్ నేతలు చరణ్ కౌశిక్ యాదవ్, నిజాముద్దీన్, కేతూరి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నాగదేవత ఆలయంలో ఎంపీ రఘునందన్ రావుతో కలసి దర్శించుకుని అనంతరం బీజేపీ సీనియర్ నాయకులు

జహీరాబాద్ అసెంబ్లీ పర్యటన లో భాగంగా శ్రీ నాగదేవత ఆలయంలో ఎంపీ రఘునందన్ రావు తో కలసి దర్శించుకుని అనంతరం బీజేపీ సీనియర్ నాయకులు గోల్ల భాస్కర్ ఆహ్వానం మేరకు జహీరాబాద్ అసెంబ్లీ పరిధిలోని పస్తేపూర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన పూజ కార్యక్రమంలో మెదక్ ఎంపీ శ్రీ రఘునందన్ రావు మరియు జహీరాబాద్ మాజీ ఎంపీ B.B పాటిల్ తో కలిసి పాల్గొనడం జరిగింది. అనంతరం గొల్ల భాస్కర్ నివాసంలో పత్రిక సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా MP రఘునందన్ రావు కాంగ్రెస్ పార్టీ కేవలం తన ఉనికి కాపాడుకోవడం కోసమే పకులాడుతుందని విలేకరుల సమావేశంలో అన్నారు. రాహుల్ గాంధీ హిడెన్ బర్గ్ అనే ఒక పత్రికను అడ్డు పెట్టుకొని ప్రధాని నరేంద్ర మోదీ పై అవాస్తవాలని ప్రచారం చేస్తున్నారని అన్నారు.

విలేకరుల సమావేశంలో మాజీ %వీూ దీదీ% పాటిల్ మరియు మాజీ DCCB ఛైర్మన్ జైపాల్ రెడ్డి వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు. అనంతరం ఝరసంగం లో శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయంలో ఎంపీ రఘునందన్ రావుతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అయాల అర్చకులు



పూర్ణకుంభంతో MPకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, సుధీర్ బండారి, జిల్లా సహా కోశాధికారి శ్రీనివాస్ గుప్తా, మండల అధ్యక్షులు విశ్వనాథ్ స్వామి, ఓంకార్, విశ్వనాథ్, వైద్యనాథ్, BJYM నాయకులు సోమ అనిల్,బండి వెంకట్, పూల సంతోష్, అలాగే జహీరాబాద్ పర్యటనలో పాల్గొనీ విజయవంతం చేసిన బీజేపీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సమగ్ర కుటుంబ సర్వే ప్రతి ఒక్క లబ్ధిదారుడు భాగస్వాములు కావాలి

### రాజ్యసభ సభ్యుడు మందడి అనిల్ కుమార్ యాదవ్

ముషీరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ప్రతి ఒక్క లబ్ధిదారుడు భాగస్వాములు కావాలని రాజ్యసభ సభ్యుడు మందడి అనిల్ కుమార్ యాదవ్ రమేష్ యాదవ్ గోవింద్ రాజ్ చిన్న రాము కృష్ణ రమేష్ భాస్కర్ సూచించారు. గత కొన్ని రోజులుగా ముషీరాబాద్ నియోజకవర్గంలో ఆరు డివిజన్లో చేపడుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే వివరాలు తెలుసుకునేందుకు బుధవారం ఆకస్మికంగా కవాడిగూడ డివిజన్లోని తాళ్ల బస్తీలో నిర్వహించిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను ఆయన వివిధ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఇంటింటికి సర్వేకు వచ్చే అధికారులు సిబ్బందికి స్థానిక ప్రజలు సహకరించి అన్ని వివరాలు తెలియజేయాలని ఆయన కోరారు. దేశంలో రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే నిర్వహిస్తున్నారని ప్రజలందరూ తమ కుటుంబ సభ్యుల సంబంధించిన వివరాలు తెలియజేసి సర్వేకు సహకరించాలని అప్పుడే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు



## ప్రతిఒక్కరు మన సంస్కృతీ సంప్రదాయాలు ఆచారాలను కాపాడుకోవలసిన అవసరం ఉంది

రవీంద్రభారతి: భారతీయత గొప్పతనాన్ని సమగ్రత సమైక్యతను విదేశాలు ఘనంగా.. చూస్తున్నాయని, ప్రతిఒక్కరు మన సంస్కృతీ సంప్రదాయాలు ఆచారాలను కాపాడుకోవలసిన అవసరం ఉందని వాసవి మహిళా సమాఖ్య ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు ఉప్పల రాజ్యలక్ష్మి పిలుపునిచ్చారు. తన కలలో వచ్చిన కథను కురుక్షేత్ర యుద్ధంతో మిళితం చేసి పుస్తకం రూపంలో తీసుకురావడం అభినందనీయం అని ఆమె ప్రశంసించారు. శుక్రవారం రవీంద్రభారతిలో రచయిత అరుణ్ కొత్త రచించిన తొలి పుస్తకం కురుక్షేత్ర అనుస్మరణాయ ఆవిష్కరణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప్పల రాజ్యలక్ష్మి ఈ పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. 250 బిసి నాటి కాలంలో జరిగిన కథకు గణిత శాస్త్రానికి, కురుక్షేత్ర యుద్ధానికి అనుసంధానం చేస్తూ కురుక్షేత్ర అనుస్మరణాయ రక్షకుని ఆగమనం తొలి భాగం విడుదల చేయడం సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరూ చదవాల్సిన ఆసక్తికర పుస్తకం అని ఆమె కొనియాడారు. సభాధ్యక్షత వహించిన బిఆర్ఎస్ నేత బొగ్గారాపు వరుణ్ మాట్లాడుతూ రచయిత కొత్త అరుణ్ జీవితం గొప్ప స్ఫూర్తిదాయకం అని మెచ్చుకున్నారు. పుస్తకం రాసేంత వరకు గడ్డం తీయనని మూడేళ్ళ పాటు ఒక దీక్షలా కృషి చేసి విజయం సాధించారని అభినందించారు. కొత్త కిరణ్ గుప్తా మాట్లాడుతూ విదేశీయులు సైతం హిందూత్వం వైపు మరలుతుంటే ఇక్కడ ఉరుకుల పరుగుల జీవనంలో జనం కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ప్రణాళికతో కాకుండా కలను కథగా మలచిన తమ్ముడు అరుణ్ గర్వకారణం అని అభినందించారు. రచయిత కొత్త అరుణ్ మాట్లాడుతూ చరిత్రను మార్చకుండా కలలో వచ్చిన ఊహను కథగా మలిచానని, 250 బిసి కాలంలో సింహళ దేశం ప్రస్తుతం శ్రీలంకలో జరిగిన కథ అని వివరించారు. కురుక్షేత్ర అనుస్మరణాయలో తొలి భాగం రక్షకుని ఆగమనం అని, రెండవ భాగం అవతార రహస్యం త్వరలో తీసుకొస్తానని ప్రకటించారు. ఈ గ్రంథాన్ని తన తలిదండ్రులు కొత్త లత ప్రసాద్ లకు అంకితం చేశారు.

## గీతంలో న్యూక్లియర్ మాగ్నెటిక్ రెసొనెన్స్ పై కార్యశాల

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: ముఖ్య వక్తలుగా ప్రముఖ శాస్త్రవేత్తలు – యువ అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, పరిశోధక విద్యార్థులు పాల్గొనవచ్చు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'ఫార్మాస్యూటికల్, బయోమెడికల్ అప్లికేషన్స్ కోసం చిన్న మాలిక్యూల్స్ యొక్క న్యూక్లియర్ మాగ్నెటిక్ రెసొనెన్స్ (ఎంఎన్ఆర్)'పై మూడు రోజుల వర్క్ షాపును డిసెంబర్ 12 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించనున్నారు. మూర్తి పేరిట గీతంలో నెలకొల్పిన అధునాతన అనలిటికల్ ఇన్ స్ట్రుమెంటేషన్ ఫెసిలిటీపై బహుళ విభాగ పరిశోధనా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యశాలలో పాల్గొనేవారికి ఎన్ఎంఆర్ స్పెక్ట్రో స్కోపీలో అవసరమైన జ్ఞానం, ఆచరణాత్మక నైపుణ్యాలను అందించడం




లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ముఖ్యంగా చిన్న అణువులు, యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ (ఏపీఐలు), మలినాలు, శరీర ద్రవాలలోని బయోమార్కర్ల నిర్మాణాత్మక లక్షణాలపై దృష్టి సారిస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిష్టాత్మక విద్యా–పరిశోధనా సంస్థల నుంచి ప్రముఖ శాస్త్రవేత్తలు పాల్గొని తమ అనుభవం, నైపుణ్యాలను సదస్యులకు వివరించనున్నారు. లక్నోలోని బయోమెడికల్ పరిశోధనా కేంద్రం ప్రొఫెసర్ నీరజ్ సిన్హా, ప్రొఫెసర్ దినేష్ కుమార్, హైదరాబాద్ లోని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీకి చెందిన డాక్టర్ ఏవీఎస్ శర్మ, డాక్టర్ జి.జితేందర్ రెడ్డి, నైపర్ ప్రొఫెసర్ రాజేష్ సొంటి తదితరులు ముఖ్య వక్తలుగా పాల్గొననున్నారు.

దీనిని యువ అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, పరిశోధక విద్యార్థుల కోసం రూపొందించారు. ఈ కార్యశాలలో పాల్గొనేవారు అత్యాధునిక 500 మెగాహెర్జ్ ఎన్ఎంఆర్ స్పెక్ట్రోమీటర్ తో శిక్షణ, స్పెక్ట్రల్ ప్రాసెసింగ్ లో విలువైన అనుభవాన్ని పొందేందుకు అవకాశం ఉంటుంది. పరిమిత సంఖ్యలో (కేవలం 30 మందికి) మాత్రమే ఈ కార్యశాలలో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నారు. ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకుంటే, వారు చేపట్టిన పరిశోధన ఆధారంగా, ఎంపిక చేసిన వారిని అనుతించనున్నారు. ఇతర వివరాల కోసం 7259 88 5177, 9951 286 720ను సంప్రదించాలని, లేదా salla2@gitam.eduకు ఈ–మెయిల్ చేయాలన్నారు.



హైదరాబాద్ పర్యటన ముగించుకుని తిరిగి ఢిల్లీకి వెళ్తున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును శుక్రవారం బేగంపేట విమానాశ్రయంలో రామంతాపూర్, హబ్సీగూడ కార్పొరేటర్లు బండారు శ్రీవాణి, కక్కిరేణి చేతన లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం.

– ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)



## హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్లో నల్ల పోచమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ నూతనంగా నిర్మించిన నల్ల పోచమ్మ దేవాలయాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్కాజ్ గిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి,పసుల ప్రభాకర్ రెడ్డి, గంధం నాగేశ్వర్ రావు, బీజేపీ నాయకులు గడ్డం సాయి కిరణ్ డివిజన్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ చారి, మాజీ ప్రధాన కార్యదర్శి సోమి రెడ్డి, పవన్ శంకర్, చాంద్ పాషా , దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వార్షికోత్సవం లో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– రామంతపూర్ లోని లక్ష్మి నారాయణ కాలనీ లో గల శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవస్థానం వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలో ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ



ధర్మకర్త లూకాస్ ,అధ్యక్షులు నాగేశ్వరరావు ,బిక్షపతి చారి మధుబాబు సుధాకర్ సురేందర్ రెడ్డి శ్రీధర్ ప్రసాద్ ఎస్కే జాకీర్ అరవింద్ బాబు కాగితపల్లి శ్రీను వేణు వి ఎన్ వి కే ప్రసాద్ బ్రహ్మచారి నామని నాగరాజు నరసింహులు చారి యాదగిరి చాట్ల శంకరయ్య పాండురంగ చారి బెస్త రవి కేశవరెడ్డి శ్రీశైలం మల్లు బాయ్ లక్ష్మి శిరీష నర్మదా ఝాన్సీ స్వరూప ప్రకృత జయ పుష్పలతసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఇస్నాపూర్ లో న్యూ లైఫ్ కల్వరి నూతన చర్చిని ప్రారంభించిన డాక్టర్ ప్రసన్న కుమార్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్ చెరు మండల ఇస్నాపూర్ గ్రామంలో పాస్టర్స్ జాన్ వెస్లీ, చంద్రశేఖర్,సామెల్ ఆధ్వర్యంలో న్యూ లైఫ్ కలవరి చర్చ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకట్ రెడ్డి, గడ్డం బాలామణి శ్రీశైలం, శోభా కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ దేవుణ్ణి ఏ రూపంలో కొలిచిన గాని కూడా మానవులవంత సమానమని దేవుడు అందరి వాడు ఒక్కోక్కరు ఒక్కో రూపం లో దేవుణ్ణి పూజిస్తారని అన్నారు.చర్చి నిర్మాణం చాలా అద్భుతంగా నిర్మించారని చర్చి నిర్వాహకులను కొనియాడారు. అనంతరం చర్చి ఫౌండర్స్ మాట్లాడుతూ ఈ చర్చి నిర్మాణానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మరియు స్థానిక ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, గ్రామ ప్రజలకు, ధన్యవాదాలు తెలిపారు.

## ఈనెల 23, 24 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపెనింగ్

**అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటరు నమోదు.**

**జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండే వారందరూ దరఖాస్తు చేసుకోవాలి. జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ క్రాంతి వల్లూరు.**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: ఎస్ ఎస్ ఆర్ – 2025 ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా రెండవసారి ఈనెల 23, 24 తేదీలలో (శనివారం, ఆదివారం) ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9,10 తేదీలలో ప్రత్యేక ఓటరు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, తిరిగి రెండవ సారి శని, ఆదివారాలు (తేదీ: 23.11.2024,24.11.2024) జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఆయా పోలింగ్ కేంద్రాల బూత్ స్థాయి ఎన్నికల సిబ్బంది ఓటర్ నమోదు దరఖాస్తుల స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. 1జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండు యువతీ యువకులు ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. నూతన ఓటరు నమోదు (ఫారం 6) తో పాటు తప్పుల సవరణ, అడ్రస్ మార్పు(ఫారం 8), చనిపోయిన వారి పేర్లు జాబితా నుండి తొలగింపు కోసం (ఫారం 7) దరఖాస్తులు సైతం ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మణికొండ అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్


రాజేంద్రనగర్ 22 నవంబర్ (వాయిస్ టుడే) మణికొండ మున్సిపాలిటీ ఎల్ఐసి కాలనీ ప్రేమ్ దాస్ గౌడ్ గురుస్వామి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప 18వ మహాపడి పూజలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ , అయ్యప్ప స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ పూజలో మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# KBN స్పోర్ట్స్ జోన్ ప్రారంభోత్సవంలో మాదిరి ప్రిథ్వీరాజ్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్ చెరు పట్టణంలోని KBN స్పోర్ట్స్ జోన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి MDR ఫౌండేషన్ కో – ఫౌండర్, బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులు జుబేర్ అలీ, ముజక్కిర్ అలీ మరియు వారి మిత్రబృందంకి అభినందించారు. ఇలాంటి సౌకర్యాలు స్థానికంగా అందుబాటులోకి రావడం వల్ల స్థానిక యువత క్రీడల మీద దృష్టి సారిస్తారని అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీఐ వినాయక్ రెడ్డి ,గూడెం మధు, లియకత్ అలీ, హనుమంత గారు, ఆదిత్య గారు స్థానిక నాయకులు మరియు KBN టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు ఆరోగ్య పెనిధి...
## ముఖ్యమంత్రి సహాయ నిధి!

### పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, నవంబర్ 22(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా 5 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.2 లక్షల 09 వేలు ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ బాధిత కుటుంబాలకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరమని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. అదేవిధంగా ప్రభుత్వ సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటన్నారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని గాంధీ తెలిపారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను ఆదుకున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని, మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది గాంధీ అన్నారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కు సహకారం అందించిన అరికెపూడి గాంధీకి బాధితుల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి ,జంగయ్య యాదవ్ ,ప్రసాద్,అనిల్ రెడ్డి ,రాంచందర్, శ్రీహరి,పూర్ణ, పద్మ మరియు తదితరులు పాల్గొన్నారు.



## దళిత రత్న అవార్డు గ్రహీత మేకల మైఖేల్ కుమారుడి వివాహానికి హాజరైన అతిరథ కాంగ్రెస్ నేతలు

కూకట్‌పల్లి, నవంబర్ 22(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దళిత రత్న అవార్డు గ్రహీత మేకల మైఖేల్ కుమారుడు రవితేజ విద్య దంపతుల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాపరెడ్డి, లక్ష్మీనారాయణ, రేష్మ , ప్రవీణ్ కుమార్, ఫణీంద్ర కుమార్, నజీర్ భాయ్, అక్బర్, శివ చౌదరి, నితిన్, బండి సుధా, పొన్నం రజిత, మనీ మనీ రాణి, సుభాష్ గౌడ్, కిట్టు, సంధ్య, పులి శివ, రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకం
### - ప్రొ:జగ్ మోహన్ సింగ్
### హైదరాబాద్ పర్యటన పోస్టర్ ఆవిష్కరించిన జర్నలిస్టులు

హైదరాబాద్: నవంబర్ 22(వాయిస్ టుడే) అంకితభావం, ధైర్యంతో భారత యువతకు మార్గదర్శకుడిగా నిలిచి, భారత స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన షహీద్ భగత్ సింగ్ విప్లవకర జీవితం దేశ యువతకు స్ఫూర్తిదాయకం అని సినియర్ జర్నలిస్ట్, కవి మోహన్ బైరాగి అన్నారు. నవంబర్ 26,27తేదీలలో హైదరాబాద్ లో పలు కార్యక్రమాలలో పాల్గొననున్న భగత్ సింగ్ మేనల్లుడు, ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్ పర్యటన కు సంబంధించిన గోడ పత్రికను పీపుల్స్ న్యూస్ ప్రధాన కార్యాలయంలో సీనియర్ జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించారు.

“కేవలం 23 ఏళ్ల వయసులోనే దేశం కోసం తన జీవితాన్ని అర్పించాడాని,చిన్న వయసులోనే ప్రజాస్వామ్యం, సమానత్వం, స్వేచ్ఛ వంటి విలువలపై ఆసక్తి కనబరిచి విప్లవ మార్గం ఎంచుకొని, బ్రిటిష్ పాలనను ఎదిరించిన భగత్ సింగ్ తన ఆలోచనలతో భారత యువతకు ఆదర్శ%శీ%గా నిలిచాడని” మోహన్ బైరాగి తెలిపారు. ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్ హైద్రాబాద్ పర్యటన ను విజయవంతం చేయాలని విద్యార్థులకు, యువతకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్టులు శేషారెడ్డి,శ్రవణ్ కుమార్, వాసాల బాలరాజ్ పటేల్, సాయి, లింగారెడ్డి పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో నూతన మార్కెట్ నిర్మాణం: ఉదయ్ కుమార్

### త్వరితగతిన పనులు పూర్తి: చిలుక మధు



ఎల్బీనగర్, వాయిస్ టుడే ప్రతినిధి: కోహెడ లో అంతర్జాతీయ ప్రమాణాలతో నూతన మార్కెట్ నిర్మాణం చేస్తామని మార్కెటింగ్ శాఖ సంచాలకులు పి.ఉదయ్ కుమార్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలం పరిధిలోని కోహెడ లో నూతనంగా నిర్మించనున్న మార్కెట్ స్థలాన్ని పరిశీలించుటకు వచ్చిన వచ్చిన సంచాలకులు ఉదయ్ కుమార్ కు మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, పాలకవర్గం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మార్కెట్ నిర్మాణ డిపిఆర్ ను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఫేజ్-1 కింద చేపట్టే నిర్మాణాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. దక్షిణ భారతదేశంలో అతిపెద్ద మార్కెట్ హబ్ గా ఉండే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. అదేవిధంగా సమీకృత మార్కెట్ నిర్మాణం చేపడతామన్నారు. సమీకృత మార్కెట్ నిర్మాణం ద్వారా ఎగుమతులు, దిగుమతులు భారీగా జరుగుతాయన్నారు. నూతన మార్కెట్ నిర్మాణంపై సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో సమీక్షా సమావేశం ఉండబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కరాచారి, డైరెక్టర్లు పన్యాల జైపాల్ రెడ్డి, అంజయ్య, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, బండి మధుసూదన్ రావు, నవరాజ్, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్త, ఇబ్రహీం మార్కెట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చిలుక నరసింహారెడ్డి, హర్ష, విజయ్, మురళి అధికారులు ఆర్ లక్ష్మణుడు, మల్లేశం, రియాజ్, లక్ష్మణ్ గౌడ్, రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుపై ఇంటింటి సర్వే దరఖాస్తులు

సికింద్రాబాద్, నవంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి ప్రారంభించిన కులగణన సర్వే అభాసుపాలయింది. ఇప్పటికే సర్వే చేస్తున్న వారిపై ప్రజలు తిరగబడుతుండగా, మరోవైపు రోడ్డుపై సర్వే ఫారాలు దర్శనమిస్తున్నాయి. తాజాగా కాప్రా మండలం జవహర్ నగర్ ప్రాంతంలో నింపిన ఫారాలు తార్నాకలోని మెట్రో స్టేషన్ సమీపంలో చిందరవందరగా పడి కనిపించాయి. దీనికి సంబంధించిన వీడియోలో సోషల్ మీడియాలో శుక్రవారం దర్శనమిచ్చాయి. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్వే పూర్తి చేసి ప్రజలకు ఏదో మేలు చేస్తామని ఊదరగొడుతున్న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, మంత్రులు ఫారాలు రోడ్లపై పడడంపై స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. వ్యక్తిగత వివరాలు తీసుకుని, దానిని క్రోడీకరించిన ఫారాలు రోడ్లపైకి వస్తే వ్యక్తిగత స్వేచ్ఛ కనుమరుగవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సంక్షేమంపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని దుయ్యబడుతున్నారు. ఘటనపై తక్షణమే సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రాజముద్ర ఉన్న పారాలను రోడ్డుపై ఎలా పడేస్తారని ప్రశ్నిస్తున్నారు. గతంలో ఆరుగ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులు సైతం రోడ్లపై దర్శనమివ్వడాన్ని గుర్తు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పాలన పడకేసిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ, రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు,సీతక్క,ఎంపీ చామాల కిరణ్ కుమార్ రెడ్డి,రాజ్ గోపాల్ రెడ్డి కి మర్యాద పూర్వకంగా కలిసి గ్రంధాలయం అభివృద్ధి కీ కృషి చెయ్యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గోన్నారు.

- భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)

## మంత్రి కొండా సురేఖతో భేటీ అయిన కాట శ్రీనివాస్ గౌడ్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: సెక్రటేరియట్‌లో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ,అటవీ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖని పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ భేటి అయ్యారు. పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న పలు అంశాలపై చర్చించడం జరిగింది.



## డ్రైవర్, కండక్టర్లకు ప్రోత్సాహక బహుమతులు అందజేత

తొర్రూరు, నవంబర్ 22 వాయిస్ టుడే : తొర్రూరు ఆర్టీసీ డిపోలో అత్యంత ప్రతిభ కనబరిచిన డ్రైవర్,కండక్టర్ లకు డిపో మేనేజర్ పద్మావతి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.శుక్రవారం ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ సందర్భంగా డిపోలో బహుమతులు అందించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ డిపోలో విధులు నిర్వహిస్తూ ప్రతిభ కనపర్చి మంచి పేరు సాధించడం అభినందనీయమన్నారు.మిగతా ఉద్యోగులు కూడా దీన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టిఐ రజిత రెడ్డి, ఆర్టీసీ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలి

### ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి



సికింద్రాబాద్, నవంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో మాల విద్యార్థుల పాత్ర మరువలేనిదని చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. డిసెంబర్ 1వ తేదీన పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న మాలల సింహగర్జన సభ గోడపత్రికను శుక్రవారం ఆర్ట్స్ కళాశాల వద్ద ఆవిష్కరించారు. మాల విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వివేక్ వెంకటస్వామి, మాల సంఘాల జేఏసీ కన్వీనర్ సర్వయ్య, భీమ్ మిషన్ ఆఫ్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ మందాల భాస్కర్, శంకర్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ఉద్యమంలో మాల విద్యార్థులు కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. మాలల సింహ గర్జన సభకు మాల కులస్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తాము ఏ కులానికి వ్యతిరేకం కాదని తెలిపారు. రాష్ట్రంలోని మాలలు, మాల అనుబంధ కులాలు ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో అభివృద్ధి కొరకు సింహగర్జనను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సభతో మాలల ఐక్యత సమాజానికి చూపెట్టాలని అన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి మాలలు ప్రతీ ఇంటి నుంచి స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓయూ ప్రొఫెసర్ సౌద సవీన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ లు గడదాసు వెంకటేశ్వర్లు, ఉదయ్, మాజీ ఉద్యోగి శంకర్, ప్రేమ్ కుమార్, లెఫ్టినెంట్ నరేశ్ కుమార్, అంసా ఓయూ అధ్యక్షులు నామా సైదులు, మాల విద్యార్థి జేఏసీ నాయకులు నూకమల్ల వీరస్వామి, మాదాసు రాహుల్, చిక్కుడు వెంకట్, పసరగొండ కిశోర్, సామ శ్రీను, రేణు, పండుగ భానుతేజ తదితరులు పాల్గొన్నారు.

# చిద్రమవుతున్న బతుకులు..
# తొంగి చూడని అధికారులు..

దంతాలపల్లి నవంబర్ 22 (వాయిస్ టుడే): జిల్లాలోని ఆ గ్రామానికి నలుదిక్కుల్లో ఎటు చూసినా పట్టుమని పది కిలోమీటర్ల దూరంలోపే రక్షకభట నిలయాలు, అంతే దూరంలో ఎక్సైజ్ శాఖ కార్యాలయం. అయినా ఆ గ్రామంలోకి తెల్లారేలోపు ద్విచక్ర వాహనాలపై వచ్చి గుడుంబా తయారీదారులు అమ్మకం దారులకు ఇచ్చి పోతున్నారు. కోడి కూయకముందే మందుబాబులు అమ్మకం దారుల ఇంటిముందు క్యూ కడుతున్నారు. వీరిలో నిండా ముప్పై ఏళ్లు నిండని వారు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. రోజూ వీరి వాలకం చూసిన వీరి భార్యలు.. పిల్లలతో సహా పుట్టింటికి వెళ్లి తాగుబోతు భర్త కు దూరంగా బతుకుతున్నారు.అకాల మరణానికి గురైపోతున్నారు. చిన్న గ్రామంలో పదికి పైగా గుడుంబా మరియూ బెల్ట్ షాపులు ఉన్నాయి అంటే సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

ఇక వివరాల్లోకి వెళితే దంతాలపల్లి మండలం లోని బొడ్లాడ గ్రామంలో బెల్ట్ షాపులు, గుడుంబా అమ్మకాలు మూడు పువ్వులు, ఆరుకాయలుగా విలసిల్లుతోంది. గ్రామంలోని కొంత మంది తమ స్వార్థపూరిత ఆలోచనలతో విచ్చలవిడిగా గుడుంబా మరియు మద్యం(బెల్ట్ షాప్స్) నిర్వహణలు చేస్తున్నారనీ గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. తెల్లారక ముందే అక్కడికి వచ్చే తాగుబోతులు చేసే గోలతో పగలు రాత్రి అనే తేడా లేకుండా తాము ప్రశాంతంగా ఉండలేక పోతున్నామని వాపోతున్నారు. ఇండ్ల మద్యలో ఇదేంగోల అని అడిగితే, మందుబాబులు మరియు నిర్వాహకులు తమ మీద దాడిచేసే అవకాశం ఉండటంతో భయం భయంగా బ్రతుకుతూ ఉన్నామనీ గ్రామస్తులు అంటున్నారు. నిత్యం తాగుబోతుల గోల, వారి మాటలు వింటున్న పక్కనున్న ఇళ్ళల్లోని పిల్లలు, నాన్న/అమ్మా.. ప్రతీరోజూ బీరు లేక సారా తాగకపోతే ఏం పనిచేయలేర ? రోజూ తాగడం తప్పనిసరినా ఏంటీ ? అని అడుగుతుంటే ఒక్కోసారి వారికి సమాధానం చెప్పడానికి నానా తంటాలు పడాల్సి వస్తుందనీ విచారం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు తాగి మాట్లాడుతున్న వారి మాటలను మరియు వాళ్ళు తూలుతూ బజారులో నడుస్తున్నప్పటి దృశ్యాన్ని అనుకరిస్తున్నారనీ, దీనితో వారి భవిష్యత్తు గురించి తమకు బెంగగా ఉందనీ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఇండ్ల మధ్య బెల్ట్ షాప్ నిర్వహణ వల్ల నిత్యం ఎవరో ఒకరు వస్తూ, పోతూ ఉండటం వల్ల దొంగలు ఎవరో, దొరలు ఎవరో తేల్చుకోలేక ఇబ్బంది పడుతున్నామన్నారు. గ్రామాల్లోని వీధుల్లో బాగా తాగినవారి లొల్లి సాధారణం అయిపోతుందనీ, ఇట్టి సమస్య గురించి గతంలో తొర్రూరు అబ్కారీశాఖ వారితో పాటుగా దంతాలపల్లి తహశీల్దారు మరియు పోలీస్ స్టేషన్లలో కూడా గ్రామానికి చెందిన కొందరు బాధిత పిల్లలు పిర్యాదు చేసినా ఉపయోగం లేకపోయిందని వాపోతున్నారు.

### విద్యార్థులకు నరక యాతన

గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణ రాత్రి అయితే మందుబాబులకు అడ్డాగా మారుతోంది. బడి గుడితో సమానం అనే విషయం మరచి తరచుగా బడిలో సిట్టింగులు వేసి ఖాళీ సీసాలు అక్కడే వదలడంతో పొద్దున్నే పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు దర్శనమిస్తున్నాయి. మద్యం తాగిన అనంతరం వాళ్ళు వికృత చేష్టలు చేస్తూ ఖాళీ సీసాలు పగలగొడుతున్నారు. దీనితో తమ పిల్లలకు ఎక్కడ గుచ్చుకుంటాయో అని విద్యార్థుల తల్లిదండ్రులు సైతం భయాందోళనకు గురవుతున్నారు.

### సమస్య తీవ్రతకు అద్ధం పట్టే సంఘటనలు మచ్చుకు కొన్ని

గ్రామ నడిబొడ్డున ఉన్న సీతారాములవారి ఆలయంలో దొంగతనం జరిగి అమ్మవారిపై ఉన్న అభరణాలు ఎత్తుకెళ్లారు. ఇలా జరగడం రెండోసారి. ఊరి బయటనే ఉన్న వ్యవసాయ మోటార్ల దొంగతనం తరచుగా జరుగుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సంపు మోటార్ ను సైతం దొంగిలించడానికి ప్రయత్నం చేశారు. మద్యానికి







అలవాటు పడిన యువత గుడుంబాలో కూల్ డ్రింక్స్ కలుపుకుని తాగుతూ మత్తుకు చిత్తు అవుతున్నారు

గ్రామానికి నిత్యం చుట్టుపక్కల తండాల్లోనుండి గుడుంబా సరఫరా అవుతుంది. మందుబాబులు తరచుగా ఎవరో ఒకరు ఏదో ఒక బజారులో ఫుల్లుగా తాగి రోడ్లపై పడిపోతున్నారు.

### అధికారుల చొరవ శూన్యం

అమ్మకం దారులు ఇలా రోజూ విచ్చలవిడిగా ఎలాంటి భయం లేకుండా గుడుంబా, మద్యం అమ్ముతున్నా అధికారుల చొరవ లేకపోవడం విస్మయం కలిగిస్తుంది. అలాగే మద్యం నిత్యం ఇండ్ల మధ్యలోనే సులభంగా అందుబాటులో ఉండటంతో చాలామంది వాటికి బానిసలై మద్యం మత్తులో ఊగుతూ కుటుంబాలను తద్వారా వారి బిడ్డల అమూల్య భవిష్యత్తును ఆగం చేసుకుంటున్నారనీ ఆందోళన చెందుతున్నారు. వీళ్లను నిత్యం గమనిస్తున్న పిల్లలు మరియు యువకులు "మనిషన్నవాడు తాగాలి, తాగి ఊగాలి అదే జీవితమంటే " అనే ధోరణికి చేరుతున్నారనీ వాపోయారు.

### ఎవరికి పిర్యాదు చేసినా ఫలితం లేదు

నాశనమైపోతున్న తమ గ్రామ భవిష్యత్తుకు మరియు ఈ సమస్యకు ముఖ్య కారకులు ఎవరు ? మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న మా గ్రామంలో ఇలాంటి విచ్చలవిడి మద్యం అమ్మకాలు ఎందుకు జరుగుతున్నాయి? అధికార యంత్రాంగం పనితీరు లోపమా ? లేక సంభందిత అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నారా? బెల్ట్ షాప్స్ నిర్వాహకుల ధైర్యానికి కారణం ఏమిటి ? కనీసం ఎలక్షన్ కోడ్ ఉన్న టైం లో కూడా వీళ్లు గ్రామంలో మద్యం, గుడుంబా నిర్భయంగా విక్రయాలు జరిపారు అంటే ఎవరి పనితీరును మేము తప్పుపట్టాలి ? మొన్నటికి మొన్న కొందరు వ్యక్తులు బాగాతాగి బజారులో ఇండ్ల మధ్యలో తన్నుకున్నారు. అలాగే ఓ వ్యక్తి మే నెలలో మధ్యరాత్రిదాకా అతిగా మద్యం సేవించి, ఎండాకాలం అని తమ ఇంటి ముందు కాంపౌండ్ లోపల పడుకున్న ఓ వృద్ధ దంపతుల వద్దకు చేరుకోబోగ అలికిడికి వాళ్ళు లేచి అరవడంతో అతను పారిపోయాడు. అలాగే కొందరు ఇలాంటి సభ్య సమాజం తల దించుకునే స్థితికి రావటానికి మద్యం అమ్మకందారుల స్వార్థపు గుణం తో పాటు, విధి నిర్వహణ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించని సంబంధిత అధికార యంత్రాంగం చేతగాని తనం కూడా ముఖ్య కారణం అని ఇట్టే అవగతం అవుతుందనీ గ్రామస్తులు తెలిపారు . పలు మార్లు కంప్లయింట్ చేస్తే ఎక్సైజ్ అధికారులు తూ %ొ%తూ%ొ% మంత్రంగా వచ్చిపోతున్నారు. ఆశ్చర్యపోయే విషయం ఏంటంటే మద్యం (లిక్కర్ ) నిల్వ %ొ% బాక్స్ ల కొద్ది దొరికినా, అబ్కారీ వాళ్ళు వదిలి వెళు_న్నారు. గుడుంబా ఐతే అమ్మకండి అని.. గుడుంబా దొరికినా కొంచంమే కదా అని చెప్పి వెళ్తున్నారు అంటే ముక్కున వెలేసుకునే పరిస్థితి మాకు ఎదురౌతుంది అని చుట్టుపక్కల ఇండ్ల వాళ్ళు విస్మయం వ్యక్తం చేస్తున్నారు .మండల కేంద్రంలోని వైన్ షాప్ వారు ఇటీవల గ్రామంలోని బెల్ట్ షాప్ లలో చెకింగ్ కోసం వచ్చి, తమ షాప్స్ నుండే లిక్కర్ తెచ్చి, ఊళ్ళో బెల్ట్ షాప్స్ ద్వారా అమ్ముతున్నారా లేక పక్క మండలానికి చెందిన షాప్స్ ద్వారా తెచ్చి అమ్ముతున్నారా ? అని చెకింగ్ చేసుకుని పోతున్నారు. అంటే వాళ్లకు ఉన్న డ్యూటీ మైండ్ మన జిల్లా పరిధిలోని అధికారులకు లేకపాయె అంటున్నారు.

### మా ఊరి భవిష్యత్తును కాపాడండి మహా ప్రభో

ఉన్నత అధికారులు ప్రత్యేక చొరవ చూపించి మా గ్రామంలో బెల్టు షాపులు,గుడుంబా అమ్మకాలు చేయకుండా చూస్తూ, గ్రామంలోని స్త్రీలకు, పిల్లలకు పొరుగింటి వారికీ స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పించాలనీ వేడుకుంటున్నారు.గ్రామంలో సీసీ కెమెరాలు పనిచేయడం లేదని, వాటిని రిపేర్ చేయాలని కోరుతున్నారు. అలాగే గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో గ్రామంలో ఎవరెవరు గుడుంబా మరియు లిక్కర్ ల అమ్మకాలను నిర్వహిస్తూ గ్రామాన్ని నాశనం చేస్తున్నారో వారి వివరాలు సేకరించి, వారిని భయంతోనో, భక్తితోనో ఈ అమ్మకాలు మాన్పించేలా ప్రత్యేక చొరవ చూపితే తప్ప దీనికి పరిష్కారం లేదని తమ గ్రామాన్ని ఆల్కహాల్ ఫ్రీ విలేజ్ గా మార్చడానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని వేడుకుంటున్నారు. ఇట్టి విషయం గురించి ఒక మహిళా సంఘం తరుపున జిల్లా కలెక్టర్ గారికి రిజిస్టర్ పోస్టు ద్వారా పిర్యాదు చేసినా ఫలితం లేదు అని చెప్పడం కొసమెరుపు.



## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### మార్కెట్ చైర్మన్ తిరుపతి రెడ్డి

తొర్రూరు, నవంబర్ 22 వాయిస్ టుడే : ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి కోరారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు శుక్రవారం తొర్రూరు పిఎసిఎస్ సెంటర్ ను స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్ గుగులోత్ బట్టు నాయక్ తో కలిసి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్న వరి ధాన్యానికి గ్రేట్-ఏ క్వింటాకు రూ.2320 తోపాటు మద్దతు రూ. 500 రూపాయలను అందిస్తుందన్నారు. గ్రేడ్- బి వరి ధాన్యానికి రూ.2300 రూపాయలను అందిస్తుందన్నారు. రైతులు దళారులకు దాన్యాన్ని అమ్మి మోసపోతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులను సూచించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఎస్.నిరంజన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకటాచారి,సొంటి రెడ్డి సంధ్యారాణి,సామ రామూర్తి, మార్కెట్ సూపర్వైజర్ రమేష్, సెంటర్ ఇన్చార్జి ప్రవీణ్,కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల నరేందర్ రెడ్డి,ధర్మారపు మహేందర్, సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి,మార్కెట్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 24న సైక్లింగ్ రన్ అండ్ రైడ్

**ఐఎంఏ సహకారంతో కేఎన్ఆర్ సైక్లింగ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**ఆదివారం నాడు కేఎంసి వద్ద ప్రారంభం**

వరంగల్ ( వాయిస్ టుడే ), నవంబర్ 22: గ్రేటర్ వరంగల్ నగరంలో కేఎన్ఆర్ సైక్లింగ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నవంబర్ 24న ఐఎంఏ వరంగల్ శాఖ వారి సహకారంతో 3 కి.మీ, 5 కి.మీ, 10 కి.మీ ల రన్ అండ్ రైడ్ సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం నాడు ఐఎంఏ హాల్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కార్యక్రమనికి సంబందించిన పోస్టర్ ను విడుదల చేసి వివరాలను నిర్వాహకులు వెల్లడించారు. కెఎన్ఆర్ సైక్లింగ్ ఈవెంట్స్ వివాహకులు నాగరాజు మాట్లాడుతూ నగర ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన మరియు సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ నివారణ, క్యాన్సర్ నివారణ వంటి కార్యక్రమాలపై అవగాహన పెంపొందించడానికి సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 6గం. నుంచి 10గం.ల వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. స్పాట్ రిజిస్ట్రేషన్స్ చేపడతామన్నారు. ఆన్లైన్లో కూడా రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని తెలియజేశారు. రిజిస్ట్రేషన్ ఫీజు 3కి.మీ లకు 399/-, 5కి.మీలకు 499/-, 10కి.మీ లకు 599/- రూ.లు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి వరంగల్ నగర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. రామ్ కుమార్ రెడ్డి, ఐఎంఏ అధ్యక్షులు డా. ఎండి అన్వర్, ఐఎంఎ సభ్యులు డా. నరేష్ కుమార్, డా. ప్రసన్న, డా. శ్రీనాథ్, డా.రితేష్, డిజె పెడల్స్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి మల్లన్న సాగర్ నుండి ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలకు ప్రజలకు మంచినీరు అందించడానికి 210 కోట్ల పనులకు శంకుస్థాపన

## పంచాయతీ రాజ్ అండ్ గ్రామీణభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- కొమురవెల్లి మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుండి ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలకు ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందించడానికి 210 కోట్ల రూపాయల వ్యయంతో 16 కిలోమీటర్ల వరకు పైపు లైన్ నిర్మాణం పనులకు పంచాయతీ రాజ్ అండ్ గ్రామీణభివృద్ధి శాఖ మంత్రి అనసూయ (సీతక్క )శంకుస్థాపన చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు అనసూయ (సీతక్క),రాష్ట్ర ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి మంత్రి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో కలసి పైలాన్ ఆవిష్కరించడం జరిగింది. పంచాయతీరాజ్ అండ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి అనసూయ మాట్లడుతూ ఈ పథకం ద్వారా 526 గ్రామాలకు తాగునీరుఅందించడం జరుగుతుందన్నారు.25 వేల కోట్లతో ప్రతి మారుమూల గ్రామాలకు డబుల్ రోడ్లు, లింక్ రోడ్లు, సిమెంట్ రోడ్లు వేయడం జరుగుతుందన్నారు.

ఇప్పటి వరకు 22 లక్షల మందికి రైతులకు 18 కోట్ల రూపాయలు



రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ప్రతి మహిళ ఉచితంగా బస్ సౌకర్యం కల్పించడం ద్వారా మూడు, నాలుగు వేల రూపాయలు ఆదా చేసుకుంటున్నారని అన్నారు.

ప్రభుత్వం వచ్చిన తరువాత యువతకు 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని, ఇంకా ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేయడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రంలో 26వ తేదీన గ్రామ పంచాయతీ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.గ్రామ పంచాయతీ వారోత్సవాలకు రూ.2 వేల కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు త్రాగునీరు అందడం లేదని మంచినీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నందున ఈ మంచినీటి కోసం కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గాలి తర్వాత మనిషికి కావాల్సింది మంచినీరు అని అన్నారు.రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం 210 కోట్ల రూపాయలతో మంచినీరు అందించడం జరుగుతుందన్నారు.16 కిలోమీటర్ల దూరం వరకు పైప్ లైన్ ను ప్రాజెక్టు పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు.18 కోట్ల వ్యయంతో వడ పర్తి నుండి చీకటి మామిడి వరకు రోడ్ల పనులు జరుగుతున్నాయన్నారు.కొలనుపాక బ్రిడ్జి రోడ్డు, యాదాపూర్ తండా నుండి జలాల్ పూర్ రోడ్డు లు మంజూరు చేయడం జరిగిందన్నారు. మూసి శుద్ధికరణ చేసి గోదావరి నీళ్లను తీసుకొని బస్వాపూర్, గంధమల్ల 1.5 టీఎంసీల నీళ్లు నింపి, లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. గోదావరి జలాలతో 90 చెరువులను నింపడం జరిగిందని అన్నారు.భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు 22 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. 11 నెలల కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు మాట్లడుతూ ఆలేరు,భువనగిరి సెగ్మంట్ లో మంచినీటి సమస్య ఉండదన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి మూసీ పాద యాత్ర చేసి మూసీ ప్రక్షాళనకు కట్టుబడి ఉందన్నారు.

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో డిప్యూటీ సీఎం ని కలవడం జరిగిందని, మంత్రి సీతక్క బస్వాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు త్వరలోనే నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు.. సైదాపురం గ్రామస్తులకు నష్టపరిహారం కింద 30 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఆలేరు నియోజవర్గంలో కొన్ని మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని గ్రామాలకు రోడ్లు వేసి అభివృద్ధి చేయాలని మంత్రిని కోరారు. రానున్న మూడు నెలల్లో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగు నీరు అందిస్తామన్నారు.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గములో నీరు విషతుల్యం అయినందున స్వచ్ఛమైన మంచినీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా మంచినీరు రావడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. మంచినీరు ఫిల్టర్లు లేకుండా నీరు తాగడం జరుగుతుందని తెలిపారు. మూసి పునర్జీవనం వలన స్వచ్ఛమైన మంచినీరు సాగునీరు అందించడం జరుగుతుందని అన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ సుధా హేమేంధర్ గౌడ్ ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా దివ్యాంగుల క్రీడా పోటీలు

వరంగల్ ( వాయిస్ టుడే ) నవంబర్ 22: జిల్లా లోని "ఓ ' సిటీ ఇండోర్ స్టేడియంలో డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా మహోత్సవ కార్యక్రమంను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు పోటీలను జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజమణి జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దివ్యాంగులు అందరిలా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, సమాజంలో అందరితోపాటూ దివ్యాంగులు సమానమేనని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ క్రీడా మహోత్సవంలో పాల్గొన్న దివ్యాంగులందరికి జూనియర్స్ (10-17 సం. ల బాల బాలికలకు వేరువేరుగా ), సీనియర్స్ (18-54 సం. ల మహిళలు మరియు పురుషులకు వేరు వేరుగా) అన్ని విభాగాలలో ఆటల పోటీలు ( రన్నింగ్, వీల్ చైర్ రేస్, షాట్ పుట్, క్యారమ్స్, చెస్ ) నిర్వహించడం జరిగింది. పోటీలలో గెలుపొందిన మొదటి విజేతలను హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపబడును. ఈ జిల్లా స్థాయి క్రీడలలో జిల్లా నలుమూలలకు చెందిన వికలాంగులు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఇందులో గెలుపొందిన విజేతలకు డిసెంబర్ 3న బహుమతులు అందజేయడం జరుగుతుందని అధికారులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి బి రాజమణి, CDPOs విద్యా, దెబోరా,జూనియర్ అసిస్టెంట్ హేమలత, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ అనిరుద్,సూపర్ వైజార్ లు కళ్యాణి, కవిత, DHEW స్టాఫ్, సఖి స్టాఫ్, డిస్ట్రిక్ట్ యూత్ and స్పోర్ట్స్ ఆఫీస్ కు సంబందించిన కోచ్ లు మరియు సిబ్బంది, జిల్లా వైద్యరోగ్య శాఖ నుండి స్టాఫ్ నర్స్, పోలీస్ సిబ్బంది, పలు వికలాంగుల అసోసియేషన్ నాయకులు, దాదాపు 200 మంది వికలాంగులు ఈ క్రీడల్లో పాల్గొనడం జరిగింది.



## కేసీఆర్‌ను కలిసిన దాస్యం

హనుమకొండ జిల్లా, నవంబర్ 22(వాయిస్ టుడే): రాష్ట్ర ప్రభుత్వ మాజీ ఛీఫ్ విప్, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం దాస్యం వినయ్ భాస్కర్ జన్మదినం సందర్భంగా కుటుంబ సమేతంగా కేసిఆర్ ను ఎర్రవెల్లి లోని వ్యవసాయక్షేత్రం లో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కేసిఆర్ పూలబొకే తో వినయ్ భాస్కర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.



## జిల్లాలో 75.15 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి..

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం బ్యూరో నవంబర్ 22(వాయిస్ టుడే): ఖమ్మం జిల్లాలో నవంబర్ 21 నాటికి 75.15 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం సర్వే ఎన్యుమరేటర్ లు ఖమ్మం కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి చేరుకుని, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కుటుంబ సర్వే నిర్వహించారు. సర్వే సిబ్బందికి కలెక్టర్ పూర్తిగా సహకరిస్తూ వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో హౌస్ లిస్టింగ్ చేసిన మొత్తం 5 లక్షల 67 వేల 338 ఇండ్లను సర్వే కోసం గుర్తించామని, నవంబర్ 21 నాటికి 4129 ఎన్యుమరేటర్ బ్లాక్ పరిధిలో మొత్తం 4 లక్షల 26 వేల 333 ఇండ్ల సర్వే పూర్తయిందని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఖమ్మంలో 54.96 శాతం, పాలేరులో 80.93 శాతం, మధిరలో 80.66 శాతం, వైరా లో 88.54 శాతం, సత్తుపల్లిలో 88.54 శాతం, జిల్లా వ్యాప్తంగా 75.15 శాతం సర్వే పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పెండింగ్ సర్వే ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల నుంచి సేకరించిన సమాచారం పకడ్బందీగా భద్రపర్చాలని, డేటా ఎక్కడా లీక్ కాకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# 24న ఖమ్మం జిల్లా యాదవ బంధుమిత్రుల వనసమారాధన

**కరపత్రాలు ఆవిష్కరించిన యాదవ సోదరులు**

**ప్రతి ఒక్క యాదవ కుటుంబం తప్పకుండా హాజరు కావాలి- మేకల మల్లిబాబు యాదవ్ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు, అఖిల భారత యాదవ మహాసభ**



ముదిగొండ మండలం నవంబర్ 22 వాయిస్ టుడే : ముదిగొండ మండల కేంద్రంలో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో (కురుమ, యాదవుల) ఖమ్మంలో జరిగే యాదవ బంధుమిత్రుల వనసమారాధన సందర్భంగా యాదవ సోదరులు కర పత్రాలను ఆవిష్కరించారు.. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క యాదవ కుటుంబం తప్పకుండా హాజరు కావాలని యాదవ మిత్రులు మరియు మేకల మల్లిబాబు యాదవ్ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు అన్నారు.. అలాగే శ్రీ క్రోధి నామ సంవత్సరంలోని కార్తీక మాసంలో నవమి నక్షత్రంలోనికి చంద్రుడు ప్రవేశించు సందర్భంగా, ఏ మానవులైతే వన భోజనం చేయుదురో వారికి సకల భోగ, భాగ్య, ఆయురారోగ్యములతో పాటు ధన, ధాన్య, వృత్తి, ఉద్యోగ మరియు వ్యాపారాభివృద్ధి కలిగి తమ సంతానములకు శ్రీ కృష్ణపరమాత్ముని ఆశీస్సులు లభించి వృద్ధి చెందుతారని. ఈ పవిత్ర కార్తీక మాసంలో ముక్కోటి దేవతలు వనములలో గల ఉసిరి, జమ్మి, రావి తదితర వృక్షములను ఆశ్రయించి ఉంటారని. కాబట్టి ఈ మాసంలో సహపంక్తి వన భోజనము చేయుట మిక్కిలి శ్రేయస్కరం..కావున ఖమ్మం జిల్లాలోని ప్రతి ఒక్క యాదవ బంధుమిత్రులు తమ తమ కుటుంబాలతో తప్పనిసరిగా హాజరై శ్రీ కృష్ణ పరమాత్ముని పూజలో పాల్గొని ఆ దేవదేవుని ఆశీస్సులు పొంది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు...అలాగే తేదీ: 24-11-2024 ఆదివారం ఉదయం గం. 9.00 ల నుండి సా? గం? 5.00 ల వరకు

**వేదిక:** చెరుకూరి మామిడితోట, కొత్తగూడెం రోడ్, ఖమ్మం నందు జరుగుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మన ఖమ్మం జిల్లాకు చెందిన మాజీ జెడ్.పి.టి.సి.లు, మాజీ యం.పి.పి.లు, మార్కెట్ కమిటి చైర్మన్లు, కార్పోరేటర్స్, మాజీ సర్పంచ్లు, మాజీ ఎం.పి.టి.సి.లు, గొర్రెల సహకార సంఘాల అధ్యక్షులు, ఇతర పదవుల్లో ఉన్న నాయకులు, డాక్టర్స్, లాయర్స్, పోలీస్, ఇంజినీర్స్, టీచర్స్, రెవెన్యూ మరియు వివిధ రకాల వ్యాపారాల్లో ఉన్న వ్యాపారులు, ఇంకా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో, వివిధ హొదాలలో ఉన్న పురుషులు మరియు మహిళలు ప్రతి ఒక్కరు తప్పకుండా ఈ ప్రకటననే మా ఆహ్వానముగా మన్నించి తప్పక హాజరు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లిబాబు యాదవ్,చిలకల వెంకట నర్సయ్య యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్, వాకదాని కోటేశ్వరరావు యాదవ్, తెల్లబోయిన రమణ యాదవ్, పొదిల సతీష్ యాదవ్, కాసు మల్లేష్ యాదవ్, తోడేటి లింగరాజు యాదవ్, వాకదాని కన్నయ్య యాదవ్, కొట్టే శ్రీనివాసరావు యాదవ్, పోతురాజు పురుషోత్తం యాదవ్, బట్టు బసవయ్య యాదవ్, చిలకల రామకృష్ణ యాదవ్ మీగడ శ్రీనివాసరావు యాదవ్(తండ్రి కోటయ్య), దనియాకుల సాయి యాదవ్, మీగడ నాగేశ్వరరావు యాదవ్ వట్టె నాగరాజు యాదవ్, రాగం కోటేశ్వరరావు యాదవ్, కనక బండి శ్రీనివాసరాజు యాదవ్ తదితరులు ఉన్నారు.

## ప్రకృతిని ఆరాధించడమే వనభోజనాల ఉద్దేశం

**అఖిలభారత జిల్లా యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్,**

ఖమ్మం బ్యూరో నవంబర్ 22(వాయిస్ టుడే): ఈనెల 24వ తారీఖు ఆదివారం, యాదవ కురుమ బంధుమిత్రుల వన సమారాధన కార్యక్రమం చెరుకూరి మామిడి తోట ఖమ్మంలో జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య కురుమ మరియు జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయి అఖిలభారత యాదవ్ మహాసభ నాయకులు పాల్గొంటారని, కావున ఈ కార్యక్రమం లో ప్రతి కురుమ యాదవ కుటుంబం పాల్గొని జయప్రదం చేయవలసిందిగా అఖిలభారత జిల్లా యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ముదిగొండ మండలంలో, తిరుమలాయపాలెం మండలంలో ప్రచార జాత నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పట్టణాలలో గ్రామాలలో నివసించే ప్రతి వ్యక్తి ఆధునిక నాగరికతకు అలవాటు పడి ప్రకృతిని ఆస్వాదించడం కరువైంది. అలాంటి ప్రకృతిని ఆరాధించడమే ఈ వనభోజనాల ప్రధాన ఉద్దేశమని, తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరూ సహపంక్తి భోజనాలు చేసి, ఒకరి క్షేమ సమాచారాలు మరొకరు అడిగి తెలుసుకుని బంధుత్వాన్ని పెంచుకొనడం జరుగుతుందని, గతంలో వనభోజనాల సందర్భంగా జరిపే యజ్ఞ యాగాదులు హొమాల వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పచ్చగా ఉండేవని, ఆ సాంప్రదాయాన్ని మన యాదవు లే ప్రారంభించడం అదృష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొదిల సతీషు వాక దాని కోటేశ్వరరావు, తెల్లబోయిన రమణ, తోడేటి లింగరాజు కాసు మల్లేష్,దుప్పటి రవి కురుమ,వాకధాని కన్నయ్య,కొట్టే శ్రీనివాసరావు పోతురాజు పురుషోత్తం, బట్టు బసవయ్య చిలకల రామకృష్ణ ధనియాకుల సాయి, మేగడ శ్రీనివాసరావు తండ్రి పేరు కోటయ్య మీగడ నాగరాజు వట్టి నాగేశ్వరరావు,రాగం కోటేశ్వరరావు, కనక బండి శ్రీనివాసరావు, పుచ్చకాయల రామకృష్ణ పుచ్చకాయల అప్పారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల సరఫరాకు దరఖాస్తులు సమర్పించాలి

**విజయా డెయిరీ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పాల పరిధి ఉప సంచాలకులు**

ఖమ్మం బ్యూరో నవంబర్ 22(వాయిస్ టుడే): నవంబర్ 28 లోగా పాల శీతలీకరణ కేంద్రాలకు వాహనాల సరఫరాకు దరఖాస్తులు సమర్పించాలని విజయ డెయిరీ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పాల పరిధి ఉప సంచాలకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేట్ రవాణా కాంట్రాక్టర్లు టాటా ఏస్/మహేంద్ర గూడ్స్ /బజాజ్ ఆటో/ డీసీఎం యజమాన్యుల నుండి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని సత్తుపల్లి కల్లూరు, కామేపల్లి, ఎర్రుపాలెం, కొత్తగూడెం, ఇల్లందు, ఖమ్మం డెయిరీ లోని పాల శీతలీకరణ కేంద్రాలు వివిధ రూట్ లలో పాలు, చల్లబరిచిన పాలు, స్టోర్ వస్తువులు హైదరాబాద్ రవాణా చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఉప సంచాలకులు తెలిపారు. దరఖాస్తు ఫారంలు ఉప సంచాలకుల కార్యాలయం, విజయ డైరీ, రోటరీ నగర్, ఖమ్మంలో లభిస్తాయని, ఇతర వివరాలకు కార్యాలయ పని వేళల్లో ఉప సంచాలకుల కార్యాలయానికి సంప్రదించాలని, ఆసక్తి గల వారు తమ దరఖాస్తులను నవంబర్ 28 సాయంత్రం ఐదు గంటల్లోపు సమర్పించాలని, ఇతర వివరాలకు 9959895460, 9121160585, 9121160552 నంబర్ల యందు సంప్రదించాలని ఉపసంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గణిత శాస్త్ర లెక్చరర్‌గా ఎస్ కే గౌసియా ఎంపిక



ఖమ్మం బ్యూరో నవంబర్ 22(వాయిస్ టుడే): ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థి ప్రభుత్వ జూనియర్ లెక్చరర్‌గా ఎంపిక 2014-17 బ్యాచ్ ఎస్ కె. గౌసియా గణితశాస్త్ర జునీవు లెక్చరర్ పోస్ట్ కు ఎంపిక అయ్యారు.

# స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా రిమాండ్‌కు తరలించాలి




ఖమ్మం బ్యూరో నవంబర్ 22(వాయిస్ టుడే): ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కరుణగిరి ప్రాంతం శ్రీ సాయి నిలయం అపార్ట్మెంట్ బాధ్యులు మాజీ ప్రెసిడెంట్ డివిఎన్ శరత్ కుమార్ , వికలాంగుల హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా నాయకులు తోటపల్లి నాగరాజు లు మాట్లాడుతూ ఈనెల 17వ తారీఖున కరుణగిరి ప్రాంతం శ్రీ సాయి నిలయం అపార్ట్మెంట్ కమిటీ నిర్వాహకులు బి.కృష్ణారెడ్డి , ఏ.శ్రీనివాస్ నేతృత్వంలో ఎస్సీ ఎస్టీ కుల వివక్షత , జాతి వైషమ్యాలు , మత విద్వేషాలను రెచ్చగొట్టుతూ దళితులను %ఉ% గిరిజనులు అంటరాని వారిగా చూస్తూ అలాగే ముస్లిం మైనారిటీల మనోభావాలను కించపరుస్తూ అపార్ట్మెంట్ లలో కిరాయిలకు ఇళ్ళు ఇవ్వకూడదని నిబంధన చేశారు . ఈ విషయం సాంఘిక మాధ్యమం ద్వారా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది . ఆయా కమిటీ నిర్వాహకులు అపార్ట్మెంట్ ఉంటున్నటువంటి ఎస్సీ ఎస్టీ వారిని దౌర్జన్యంగా ఇళ్ళు ఖాళీ చేయించారు . నాలుగు సంవత్సరాలుగా 101 ప్లాట్ లో కిరాయికి ఉంటున్న మాదిగ కమ్యూనిటీకి చెందిన తోటపల్లి నాగరాజు దివ్యాంగుడును దౌర్జన్యంగా అతి కిరాతికంగా ఇల్లు ఖాళీ చేపించారు . 405 ఫ్లాట్ లో ఉంటున్న గిరిజన లంబాడి కులం కు చెందిన శరత్ నాయక్ పై కమిటీ సభ్యుడు కె.నాగార్జున మా నిర్ణయాలను ప్రశ్నిస్తావా ? ఎంత ధైర్యం నీకు..... అంటూ, దౌర్జన్యంగా దాడికి చేసి గాయపరిచారు . అదేవిధంగా 102 ప్లాట్ లో నివాసం ఉంటున్న దళిత కులానికి చెందిన బి.నరసింహ అనే ఒక ఏ ఆర్ కానిస్టేబుల్ ను బెదిరించి అతని పార్కింగ్ ప్లేసును దరిపల్లి కోటయ్య అనే మరొక సభ్యుడు తో కబ్జా చేశారు . ఎవరైనా ఎస్సీ , ఎస్టీ , ముస్లిం మైనార్టీ వాళ్లు అపార్ట్మెంట్లో ఇళ్ళు కిరాయి అడిగితే ఇంటి ఓనర్లు ఇవ్వడానికి సిద్ధపడ్డా కమిటీ నిర్వాహకులు అడ్డు తగులుతున్నారు అని అన్నారు . ఇట్టి విషయమై స్థానిక ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో శ్రీ సాయి నిలయం అపార్ట్మెంట్ కమిటీ నిర్వాహకుల పైన కుల సంఘాలు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది . రూరల్ పోలీస్ వారు తేది 18/11/24న బి. కృష్ణారెడ్డి పై ఎస్సీ%ఉ% ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగింది . అతనికి స్టేషన్ బెయిల్ కాకుండా రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు . ఇటువంటి వారి పై కేసు నమోదు అయిన తర్వాత కూడా బయట ధైర్యంగా తిరుగుతా ఉంటే సమాజం పై చెడు ప్రభావము పడుతుందని అన్నారు . ఇటువంటి వ్యక్తుల ఆలోచనలు సభ్యసమాజానికి ప్రమాదం . కుల వివక్షత జాతి వైషమ్యాలు మత విద్వేషాలను ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తున్న వారిపై ఇన్వెస్టిగేషన్ జరిపించాలని కోరారు . అపార్ట్మెంట్లో ఉంటున్న మరికొందరు ఏ. శ్రీనివాస్ , దరిపల్లి కోటయ్య , లక్కినేని అనురాధ , ఏడు కొండలు , కే. నాగార్జున లపై కేసు నమోదు చేయాలని పత్రిక ముఖంగా వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బానోత్ రమేష్ నాయక్ , ప్రధాన కార్యదర్శి రవిచంద్ర చోహన్ , తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు భూక్య లచ్చ నాయక్ , తెలంగాణ స్టేట్ అంబేద్కర్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జై భీమ్ నారమళ్ళ , గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు , ఎరుకల సంఘం నాయకులు పాలకుర్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు .

# మాతృ మరణాలపై రివ్యూ సమావేశం

ఖమ్మం బ్యూరో నవంబర్ 22(వాయిస్ టుడే): స్థానిక ఐడిఓసి లో గల సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మాతృ మరణాలు జరగటానికి కారణాలను విశ్లేషంచారు. ఈ సందర్భంగా DMHO మాట్లాడుతూ ప్రసవిస్తూ ఏ తల్లి మరణించకూడదు, ప్రసవించిన తరువాత ఏ బిడ్డ మరణించకూడదు అనే నినాదాన్ని మనం గుర్తు పెట్టుకోవాలని, అదే ఉద్దేశ్యంతో వారికి సేవలందించాలని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ప్రతి క్షణం ముఖ్యమైనది దానికి తగ్గట్లు వైద్యులు, సిబ్బంది సిద్దంగా ఉండి వారికి అందించాల్సిన చికిత్సలు వెంటనే అందించి మాతృ మరణాలు జరుగకుండా చూడాలని చెప్పారు. ఏ టైమ్ లో అయినా వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని క్షణం లేటు అయితే ప్రమాదం జరుగుతుంది, కావున నిర్లక్ష్యం లేకుండ నిబద్దతతో సేవలందించి కాపాడాలని అన్నారు. మాతృ మరణాలకు కారణాలు తిరిగి పునరావృతం కాకుండా సేవలందించాలని చెప్పారు. మొత్తం (6)మరణాలు జరగగా వాటిలో సుబ్లెడ్, మామిళ్ళగూడెం, వైరా, కల్లూరు, ముస్తఫానగర్ మరియు ఎం వి పాలెం %ూఁజ% పరిధిలో గల కేసులను రివ్యూ జరిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు, డి సి ఎచ్ ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్, డాక్టర్ సైదులు, డాక్టర్ చందునాయక్, సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్, ఎచ్ ఓ డి (గ్యానాకాలజీ )డాక్టర్ యామిని, డాక్టర్ రెహానా బేగం, డెమో సాంబశివరెడ్డి, డి ఎస్ ఓ దుర్గ మరియు వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం



# విద్యారంగ సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగిన మూల్యం తప్పదు

## ఖమ్మం జిల్లాకు ప్రాతినిత్యం వహిస్తున్నా ముగ్గురు మంత్రులు కూడా యూనివర్సిటీ గురించి మాట్లాడారా?

ఖమ్మం బ్యూరో నవంబర్ 22(వాయిస్ టుడే): విద్యారంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే కెసిఆర్ ను తెలంగాణ సమాజమంతా ఎలా విస్మరించిందో అదే గతి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని టి పి టి ఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి విజయ్ మాజీ పి డి ఎస్ యూ జిల్లా నాయకులు ధరణి కృష్ణ ప్రభుత్వన్ని హెచ్చరించారు. స్థానిక ఎస్. అర్. అండ్ బిజీ .యన్.అర్ డిగ్రీ కాలేజీ నందు ప్రోగ్రెస్సివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనిటీ పి డిఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ అధ్యక్షన పి డిఎస్ యూ కాలేజీ నిర్మాణ జనరల్ బాడీ లో టి పి టి ఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి విజయ్ మాజీ పి డి ఎస్ యూ జిల్లా నాయకులు ధరణి కృష్ణ పి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి వెంకటేష్ లు ముఖ్య వక్తలుగా పాల్గొని విద్యార్థులను ఉదేశించి మాట్లాడారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయినటువంటి జిల్లా జనరల్ యూనివర్సిటీ హామీని జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ఉండి కూడా కనీస




ప్రస్తావన తీసుకురాకపోవడం, యూనివర్సిటీ ఏర్పాటు పట్ల చిత్తశుద్ధితో ముందుకు దుర్మార్గమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగా అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీలు ఇచ్చి బడ్జెట్లో 15% నిధులు కేటాయిస్తామని చెప్పి కేవలం 7.8% నిధులు మాత్రమే కేటాయించడం దుర్మార్గం అన్నారు. గత ప్రభుత్వం విడుదల చేయనటువంటి ఫీజు రేయంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగా బలోపేతంలో కీలకపాత్ర పోషిస్తున్నట్లు చెప్పే ప్రభుత్వం నేడు విద్యార్థులకు ప్రభుత్వ విద్యాసంస్థలలో కనీస వసతులు కల్పించకపోవడం శోచనీయమన్నారు.విద్యార్థుల సమయానికి అనుగుణంగా, విద్యార్థుల సంఖ్య అనుగుణంగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాల్సినటువంటి ప్రభుత్వం నేడు కనీసం ఆ వైపు చర్యలు తీసుకోకపోగా కనీసం విద్యార్థులందరికి ఉచిత బస్ పాసు అమలు చేయకపోవడం వారి వైఖరికి నిదర్శనం అన్నారు.జూనియర్ డిగ్రీ కళాశాలలో డ్రాప్స్ తగ్గించి నాణ్యమైన బోధన అమలు చేయడంలో భాగంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, గత ప్రభుత్వం హామీ ఇచ్చి తప్పుకుంటే కనీసం మీరు ఆ హామీని అమలు చేయకపోవడం సమంజసమేనా?

తక్షణమేరంగ ఖమ్మం జిల్లా కేంద్రం గా ఉన్న ఎస్. అర్. అండ్ బిజీ. యన్ .అర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ని ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ గా ఏర్పాటు చేయాలని మరియు విద్యారంగా లో నెలకొన్న విద్యా రంగా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని లేని పక్షంలో విద్యార్థి ఉద్యమాల ద్వారానే, ప్రభుత్వ మెడలు వంచి సమస్యలు పరిష్కరించుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు వినయ్, శ్రీను, పృథ్వి, సందీప్, కాలేజీ నాయకులు నరేందర్, లాల్ పాషా, కావ్య, నాజియా, తదితరులు సమీర్, సాదిక్, ఉదయ్, గణేష్, నరేందర్, నిఖిల్, పాల్గొన్నారు.

# ఖమ్మం మార్కెట్లో పత్తి మిర్చి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు

### ఖమ్మం మార్కెట్లో పత్తి కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్యాన్ని మాజీ మంత్రులకు చెప్పుకున్న రైతులు



అనంతరం మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. బోనస్ మాట బోగస్ అయింది మద్దతు ధర కూడా రావట్లేదు. 6500 రూపాయలు కూడ మద్దతు ధర పత్తికి రాలేదు. పత్తి ప్రతి క్వింటాకు రైతుకు 1500 నష్టం వాటిల్లుతుంది. లక్షా ఇరవై వేల మెట్రిక్ టన్నులు కూడా పత్తి కొనలేదు మొత్తం దళారులకే పోతుంది. ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టడం కుట్రలు చేయడం తప్ప కాంగ్రెస్ చేసింది జీరో. వరి,పత్తి పంట దళారుల పాలు అవుతుంది ప్రభుత్వం ఏమి చేస్తోంది. రైతు బంధు లేని రుణమాఫీ లేని మద్దతు ధర లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు పత్తికి గరిష్టంగా 11 వేలు కనిష్టంగా 9 వేలు ధర పలికింది.. ఇప్పుడు ఎందుకు ధర తగ్గింది. పత్తి రైతులకు మద్దతు ధర రావాలి 500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం ను డిమాండ్ చేస్తున్నాం. సిసిఐ రైతుల దగ్గర కొనట్లేదు దళారుల దగ్గర కొంటున్నారు. మిర్చి కి 13 వేలు కూడా రాటల్లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు కోటలు చేతలు గడప దాటల్లేదు. జిల్లా మంత్రులు ఆధిపత్యం కోసం బాగా బిజీ అయ్యారు. ప్రజా సమస్యలను గాలి కొదిలి గొప్పలుకు పోతున్నారు. సన్నాలకు బోనస్ కూడా ఇవ్వట్లేదు. ఖమ్మం జిల్లాలో సన్నాలు 4 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం పండింది. ఒక్క రైతుకు అయినా బోనస్ ఇచ్చారా మొత్తం దళారులు కొంటున్నారు. ఆంధ్రా దళారులు వరి ధాన్యం కొనుక్కొంటున్నారు.

# వరద బాధితులకు నష్టపరిహారం 16,500 పడని వారికి బ్యాంకు ఖాతాలలో వేయాలి

ఖమ్మం బ్యూరో నవంబర్ 22(వాయిస్ టుడే): 30 డివిజన్లో అభినవ్ స్కూల్ నుండి సుందరయ్య నగర్ మండేపూడి ఈశ్వరరావు (రాము కిరాణం షాప్) వరకు సిసి రోడ్డుని పూర్తిచేయాలని అలాగే వరద ముంపును గురైన బాధితులకు నష్టపరిహారం 16,500 బ్యాంకులలో పడని వారికి వెంటనే బ్యాంకు ఖాతాలో వేయాలని అన్నారు. ఈరోజు సిపిఎం 30 డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం మునిసిపల్ కమిషనర్ శ్రీ అభిషేక్ అగస్త్య గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ వినతి పత్రంలో సుందరయ్య నగర్ లో పంపింగ్ వెల్ రోడ్డు ఆటో స్టాండ్ అభినవ స్కూల్ నుండి స్ట్రైట్ గా ఎర్ర రమేష్ గారి ఇల్లు దాటిన తర్వాత మండేపూడి ఈశ్వర్ గారి ఇల్లు రాము కిరాణా షాపు వరకు సిసి రోడ్డును పూర్తి చేయాలని సీసీ రోడ్డు ని పూర్తిగా వేయకుండా తగ్గించాలని చూస్తున్నారని విషయం సిపిఎం పార్టీ బృందం తెలుసుకోనగా సిపిఎం పార్టీ 30 డివిజన్ బృందం ఈరోజు కమిషనర్ గారిని కలిసి ఇట్టి సమస్యలపై మెమోరాండం ఇవ్వడం జరిగింది. అలాగే గొల్లపాడు కెనాల్ ఒక కాలువ కోసం సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు ఇంటిపక్కనుండి గొల్లపాడు అండర్ డ్రైను కోసం ఇదివరకు ఉన్న సిసి రోడ్డుని పగలగొట్టడం జరిగింది. కేవలం డ్రైను మందమే రోడ్డును వేశారు. అలా చేయడం వలన వాహనాలు వెళ్ళటానికి ఇబ్బంది కరంగా ఉంది అలాగే ఆ గోళ్లపాడు కెనాల్ ఇరువైపులా సీసీ రోడ్డుని నిర్మించాలని కోరడం జరిగింది. తరువాత ఆగస్టులో 31 వ తారీఖున సెప్టెంబర్ ఒకటవ తారీఖున



వచ్చిన వర్షాలకు ఖమ్మం మున్నేరు వరద ఉప్పొంగి ఖమ్మం 3 టౌన్ ప్రాంతంలో ఖమ్మం కాలువొడ్డు నుండి పంపింగ్ వెల్ రోడ్డు పెద్దమ్మ గుడి తల్లి సుందరయ్య నగర్ ఏరియాలలో నీళ్లు ఇండ్లలోకి చేరి బట్టలు బియ్యం సామాన్లు పుస్తకాలు ఫ్రిజ్లు వాషింగ్ మిషన్లు మంచాలు సోఫాలు అలాగే దారబంధాలు తలుపులు కిటికీలు ఇంటికి చుట్టూ ఉన్న ప్రహరీ గోడలు కూలిపోయి సుమారు 5 లక్షల రూపాయలకు నష్టం వాటిల్లింది కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పలు ప్రాంతాలలో పర్యటించి సమీక్షించి తక్షణ ఆర్థిక సహాయం కింద కేవలం 16,500 రూపాయలను నష్టపోయిన వారికి బ్యాంకు ఖాతాలలో వేస్తామని చెప్పి కలెక్టర్ జీవోలు జారీ చేయడం జరిగింది. ఇప్పటికీ మూడు నెలలు కావస్తున్న ఇంకా వరద సహాయం అందని వారు చాలామంది ఉన్నారు వారికి వెంటనే వారి బ్యాంకు ఖాతాలలో నష్టపరిహారాన్ని వేయాలని కమిషన ర్ గారిని కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ రెండు విషయాలపై కమిషనర్ గారు సానుకూలంగా స్పందిస్తూ వెంటనే దానికి సంబంధిత అధికారులను ఈ విషయంపై సమగ్రంగా పరిశీలించి పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ సీనియర్ నాయకులు బండారు యాకయ్య, షేక్ హిమామ్, శీలం వీరబాబు, సారంగి పాపారావు, హెచ్ పేరయ్య, పంది స్వామి, ఆంగోతు లక్ష్మణ్, భారత్ కళ్యాణి, సూర మల్లమ్మ, పిట్టల పద్మ, చల్లా బద్ర, ఆబోతు శశికళ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేత



ఖమ్మం బ్యూరో నవంబర్ 22(వాయిస్ టుడే): ఖమ్మం జిల్లా మరియు ఎన్టీఆర్ జిల్లా నెమలి పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కల్వ సుజాత ను ఖమ్మం గుట్టల బజార్లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు కలుసుకొని వినతి పత్రం అందజేసిన నేలకొండపల్లి వాసి నెలకొండపల్లి వాసవి భవన అధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాస్.

గత 32 సంవత్సరాలుగ వాసవి భవన్ స్థలము మరియు అందులోని రైస్ మిల్ ఆర్యవైశ్య కళ్యాణ మండపంకై కొనుగోలు చేసి రిజిస్టర్ చేపించకుండా, జైలా రిజిస్టర్ చేపించకుండా కొంతమంది పెద్దలు ఆర్యవైశ్య ఉమ్మడి ఆధాయం వారి చేతిలో ఉండాలని కుట్రతో చేస్తున్న పనులకు అడ్డుకట్ట వేయాలని ఉద్దేశ్యంతో గత 8 సంవత్సరాలుగా వాసవి భవన్ మీటింగ్ పెట్టకుండా, లెక్కలు చెప్పకుండా వారి ఇష్టాను సారంగా చేస్తూ నిధులు పక్క దారి పడుతున్నాయని వాసవి భవన్ రిజిస్టే) షన్, బైలా రిజిస్ట్రేషన్ అకౌంట్ బిలిటీ లీగల్గా ఉండాలి అని అధ్యక్ష వాసవి భవన్ ఎన్నికల్లో గెలిచి అధ్యక్షునిగా బాధ్యతలు తీసుకున్నాను. కాని పేదవాడు అనే సాకులో 3 నెలలుగా నాకు భాధ్యతలు ఇవ్వకుండా బ్యాంకు లావాదేవీలు జరపకుండా కుట్ర చేసారు. 3 నెలల తరువాత బాధ్యతలు, వాసవిభవన్ అభివృద్ధి గురించి సభ్యులకు తెలియజేస్తు ఆధాయ ఖర్చులు, వాట్సప్ గ్రూపులు, మీటింగ్ ద్వారా తెలియజేశాను. వాసవి భవన్ బైలా రిజిస్ట్రేషన్ కోసం చట్ట బద్ధం. -గా ముందుకు వెళ్లామని చర్చకు ఆహ్వానించాను. ఇది నచ్చని పెద్దలు వాసవి భవన్ ఇక వారి చేతుల నుంచి వెళ్ళు పోతుందని. కుట్ర) చేసి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు వనమావేణుగోపాల రావు (సూరి)తో ముందుగానే మాట్లాడుకొని కమిటికి, అధ్యక్షులకి విభేదాలు ఉన్నాయి. అని వాటిని సాకుగా చూపి నన్ను వాసవి భవన్ అధ్యక్షపదవి నుండి పక్కకు పెడుతున్నాం. ఇప్పుడు అడక్ కమిటీ అని అప్పటికప్పుడు నిర్ణయించి వాసవి భవన్ కు సంబంధించిన పుస్తకాలు, లావాదేవీలు పుస్తకాలు, రసీదు బుక్, డే బుక్లు, బైలా తీర్మాణం సంబంధించిన అన్ని స్వాధీనం చేసుకొని నాకు జిల్లా అధ్యక్షులుగా అధికారం ఉంది అని, కమిటీ ని ఏర్పాటు చేసే హక్కు ఉందని వారించి అడక్ కమిటీకీ బాధ్యతలు ఇచ్చి నన్ను అవమానించిడం జరిగింది. నేను సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేసి వారి నిర్ణయం తీసుకుందాము అని చెప్పినాను అయినా కూడా వినలేదు,ఆర్య వైశ్యుల ఉమ్మడి ఆస్థులు కాపాడవలసిన బాధ్యత,గౌరవంగా, ఎన్నోకోబడి,గెలిచిన పదవి నుండి పక్కన బెట్టడం సమ%శీ%జసం కాదు నాకు వాసవి భవన్ అధ్యక్ష బాధ్యతలు ఇంకా రెండు సంవత్సరాలు పదవి ఉన్నది. కావున నాకు బాధ్యతలు ఇప్పించి వాసవి భవన్ బైలా రిజిస్ట్రేషన్ కి, వాసవి భవన్ అభివృద్ధికి సహకరించగలరు. ఆర్యవైశ్య ఉమ్మడి ఆస్తులు, ఆధాయం, పేద, మధ్య తరగతి వారికి ఇబ్బంది కల్గిస్తున్న, నష్ట పరుస్తున్న వారిని అన్ని రకాల పదవుల నుండి నుండి తొలగించి మరొక సారి ఇటువంటి. పనులు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

# ట్రాన్స్ జెండర్‌లు ఆత్మ గౌరవంతో జీవించేందుకు సహకారం

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## ట్రాన్స్ జెండర్‌లతో సమావేశమైన జిల్లా కలెక్టర్



ఖమ్మం బ్యూరో నవంబర్ 22(వాయిస్ టుడే): ట్రాన్స్ జెండర్ లు ఆత్మగౌరవంతో జీవించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ట్రాన్స్ జెండర్ లతో సమావేశమయ్యారు. ట్రాన్స్ జెండర్ లకు ఆధార్ కార్డు జారీ, పేరు మార్పు విధానం, అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్, నూతన ఎస్.హెచ్.జి. ల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమానికి చర్యలు చేపడతామని అన్నారు. ఆధార్ కార్డులు లేనివారికి ఆధార్ కార్డుల జారీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. పేరు మార్చుకోవాలనుకుంటే చేయాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. రేషన్ కార్డు కోసం ట్రాన్స్ జెండర్ లు దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం నూతన రేషన్ కార్డులు మంజూరు సమయంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేకంగా ప్రభుత్వం నుండి ఎటువంటి పెన్షన్ పథకం లేదని, ఒంటరి మహిళల కోట క్రింద పెన్షన్ మంజూరుకు దరఖాస్తులు సమర్పిస్తే, మంజూరుకు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాల తరహాలో ట్రాన్స్ జెండర్లు సంఘాలుగా ఏర్పాటయితే వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు రుణాలు అందిస్తామని అన్నారు. ఖమ్మం నగర పరిధిలో 13 చోట్ల స్త్రీ టీ లను ఏర్పాటు చేయనున్నట్లు, వీటిలో 2 చోట్ల ట్రాన్స్ జెండర్ లకు అవకాశం కల్పిస్తామని, మరో నాలుగు ఇతర వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందిస్తామని, ట్రాన్స్ జెండర్ లు చర్చించుకుని, ఎటువంటి వ్యాపారం ప్రారంభించాలో ఆలోచించుకోవాలని కలెక్టర్ సూచించారు. ట్రాన్స్ జెండర్లకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిఆర్డీవో ఎస్. సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ డీలర్ల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలి

వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 23 హుస్నాబాద్: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శాసనసభ పక్ష నాయకుడు కామ్రేడ్ కూనం నేని సాంబశివరావు సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి సిద్దిపేట జిల్లా పార్టీ కౌన్సిల్ సమావేశానికి విచ్చేసిన సందర్భంలో రేషన్ డీలర్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను నెరవేర్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అసెంబ్లీలో రేషన్ డీలర్ల పలు సమస్యలను సభ ముఖంగా విన్నవించాలని శాసనసభ పక్ష నాయకులు సాంబశివరావు గారికి రాష్ట్ర రేషన్ డీలర్ల అధ్యక్షులు మరియు వారి కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది కార్యక్రమంలో రేషన్ డీలర్ల రాష్ట్ర అధ్యక్షుడు దొమ్మాటి రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణులపల్లి చంద్రం మరియు జిల్లా రాష్ట్ర కార్యవర్గాలు అదేవిధంగా సిపిఐ జిల్లా సెక్రెటరీ మంద పవన్ మరియు సిద్దిపేట జిల్లా రేషన్ డీలర్ కార్యవర్గం పాల్గొన్నారు తదనంతరం సాంబశివరావు శాసనసభ ఎమ్మెల్యే డీలర్ల సమస్యలను సీఎం దృష్టికి తీసుకు వెళ్లడమే కాకుండా శాసనసభలో చర్చించి ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, 23 నవంబరు 2024



## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటానికి సన్నద్ధంకండి

**డిసెంబర్ ఒకటి నుండి 5 వరకు జరిగే ప్రోగ్రామ్‌లన్ని సక్సెస్ చేయాలి**

**బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి,**
**ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేద మహిపాల్ రెడ్డి**

కరీంనగర్ అక్టోబర్ 22(వాయిస్ టుడే)అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేకపోయిందని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల పై పోరాటాలకు మానకొండూరు నియోజకవర్గ బిజెపి శ్రేణులు సిద్ధం కావాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేద మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం రోజున తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్లోని శ్రీ తపాల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణ ఆవరణలో బిజెపి మానకొండూరు నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పార్టీ ఆధ్వర్యంలో డిసెంబర్ 1 నుండి 5 జరిగే ప్రోగ్రామ్ ల గురించి మానకొండూరు నియోజకవర్గం బిజెపి శ్రేణులతో విస్తృత చర్చ జరిపి అభిప్రాయాలను సేకరించారు. అనంతరం ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేద మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను నిరసిస్తూ డిసెంబర్ 1న మానకొండూరు నియోజకవర్గం లో నీ అన్ని మండలాల మీదుగా భారీ వాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రోగ్రాంలో భాగంగా మానకొండూరు నియోజకవర్గ కేంద్రంలో భారీ బహిరంగ సభకు కూడా ఉంటుందని చెప్పారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గ ట్టడానికి, ప్రజలకు అండగా నిలబడడానికి పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలన్నింటినీ విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజానీకానికి ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు, డిక్లరేషను అమలు చేసేవరకు బిజెపి విడిచిపెట్టదన్నారు. ఇట్టి సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, జిల్లా అధికార ప్రతినిధి , ప్రోగ్రాం కోకన్వీనర్ అలివేలు సమ్మిరెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర , మాజీ సర్పంచ్ ఏలేటి చంద్ర రెడ్డి, మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, రాపాక ప్రవీణ్, నాయకులు లక్ష్మణాచారి, దొంగల రాములు, గడ్డం అరుణ్, తిరుపతిరెడ్డి , అబ్బని తిరుపతి, అంబటి తిరుపతి రాజు , నరేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## వార్షిక తనిఖీల్లో భాగంగా చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

చిగురుమామిడి (వాయిస్ టుడే): కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సందర్శించారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధుల గురించి తెలుసుకున్నారు. వివిధ నేరాల్లో పట్టుబడి పోలీసు స్టేషన్ ఆధీనంలో ఉన్న వాహనాల గురించి అడిగి, వాటిని తొలగించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో, గ్రామాల్లో, వార్డుల్లో వీధి రౌడీలుగా చలామణి అవుతూ గ్రూపులుగా ఏర్పడి, సామాన్య ప్రజలను బెదిరింపులకు గురిచేసినా మరియు ప్రజల తరుచూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని గుర్తించి వారిపై రౌడీ షీట్లు తెరవాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సూచించారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం, పేకాట ఆడేవారిని గుర్తించి పట్టుకోవడం వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ స్వామి, చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ఎస్సై రాజేష్ లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నికల విధులలో పాల్గొన్న ఉపాధ్యాయులకి ఈఎల్స్ మంజూరి చేయాలి

వాయిస్ టుడే నవంబర్ 22( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) ఎన్నికల విధులలో పాల్గొన్న ఉపాధ్యాయులకి ఈఎల్స్ మంజూరి చేయాలని టిఫిటిఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిట్యాల విజేందర్ రెడ్డి, సుంచు నరేందర్,లు జిల్లా విద్యాశాకధికారి కి ప్రాతినిధ్యం చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి సెలవులలో పార్లమెంట్ ఎన్నికల విధులలో పాల్గొన్న ఉపాధ్యాయులకు ఈఎల్స్ వెంటనే మంజూరి చేయాలనీ,సామజిక సర్వే డేటా ఎంట్రీ నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని, సబ్జెక్టు కొరత ఉన్న ఉన్నత పాఠశాలలకు మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలకు ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలనీ,నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ కోసం నిర్వహించే పరీక్షలు అక్రమాలకు తావులేకుండా నిర్వహించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు శివాజీ, సత్యక్రిష్ణ, బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.






## మధిరలో అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న పోలీసులకు హరీష్ సీరియస్ వార్నింగ్

**మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే:-హరీష్ రావు**

**చింతకాని మండలం ప్రొద్దుటూరు,దలచ్చగూడెం గ్రామాల్లో విస్తృతంగా పర్యటన**

**బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో గ్రాండ్ సక్సెస్**

**పాల్గొన్న మాజీ మంత్రులు గంగుల,పువ్వాడ,ఎంపీ వద్దిరాజు,ఎమ్మెల్సీ మధు,సండ్ర,కొండబాల**

మధిర నియోజకవర్గం నవంబర్ 22 వాయిస్ టుడే : మధిర నియోజకవర్గంలోని ప్రొద్దుటూరు,లచ్చగూడెం గ్రామాల్లో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు శుక్రవారం విస్తృతంగా పర్యటించారు.మొదట ప్రొద్దుటూరు గ్రామంలో హరీష్ రావుకి పూలతో ఘన స్వాగతం పలికారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆత్మహత్య చేసుకున్న బోజెడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించి,కుటుంబానికి బీఆర్ఎస్ ప్రభుత్వ పక్షాన అండగా ఉంటాం అని బీఆర్ఎస్ బృందం తెలిపింది.అనంతరం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో జైలుకు వెళ్లి వచ్చిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ కమల్ రాజు అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు.ఈ సందర్భంగా పోలీసులకు హరీష్ రావు మాస్ వార్నింగ్ ఇచ్చారు.

## పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**



ఖమ్మం బ్యూరో నవంబర్ 22(వాయిస్ టుడే): వాతావరణ పరిస్థితిలో వస్తున్న మార్పు నేపథ్యంలో హాస్టల్ లలో చదివే పిల్లల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జలగంనగర్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీని (బాలురు) తనిఖీ చేశారు. విద్యాలయ ఆవరణ, లోపల పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాలయంలో తరగతుల నిర్వహణ, పాఠ్య పుస్తకాలు అందించారా, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, త్రాగునీరు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులకు అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వంటి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం విద్యాలయంలోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతం, డార్మెంటరీ తనిఖీ చేశారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టల్ పరిసరాలు, ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు తాజా సరుకులు, కూరగాయలతో భోజనం అందించాలని, నిల్వ చేసిన భోజనం పదార్థాలు విద్యార్థులకు ఇవ్వవద్దని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వాతావరణంలో వస్తున్న మార్పులను గమనిస్తూ పిల్లల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జలుబు, దగ్గు, జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే అవసరమైన చికిత్స అందజేయాలని, జింకల తండా వద్ద నూతనంగా నిర్మించే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ లో శాశ్వత సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రస్తుతం అత్యవసర వసతులు కల్పించేందుకు ప్రతిపాదనలు ఇవ్వాలని, పిల్లలకు వాటర్ హీటర్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జూనియర్ లెక్చరర్లు జావేద్ పాషా, ఇందిర, మహేష్, సిబ్బంది హసన్, పర్వేజ్ పాష, తదితరులు వున్నారు.

## టిమ్ యంత్రాలలో మార్పులు చేసి ఉద్యోగభద్రత కల్పించాలి

**రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ ( ఆర్ పి ఎఫ్ సి)కు లేఖ**





ఖమ్మం బ్యూరో నవంబర్ 22(వాయిస్ టుడే) ఉమ్మడి రాష్ట్ర ఆర్టీసీలో పనిచేస్తూ 2014 లో హయ్యర్ పెన్షన్ అర్హత కలిగి ఉండి చిన్నచిన్న కారణాలతో హయ్యర్ పెన్షన్ ఆప్షన్ తిరస్కరించబడిన 7373 మంది వద్ద నుండి పెన్షన్ నిధికి అదనంగా చెల్లించిన మొత్తాలను తిరిగి వారి ప్రావిడెంట్ ఫండ్ (పిఎఫ్) ఖాతా లలో వడ్డీతో సహా చెల్లించాలని కోరుతూ ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ రీజినల్ కమీషనర్ కు లేఖ రాసిన టీజిఎస్ ఆర్టీసి యాజమాన్యానికి ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్ డబ్ల్యూ ఎఫ్) రాష్ట్ర కమిటీ తరపున ధన్యవాదములు తెలియచేస్తునట్లు రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు,వివిఎస్ రావు లు ఒక ప్రకటనలో తెలిపారు.

గురువారం సాయంత్రం ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు అధ్యక్షతన ఆన్ లైన్లో జరిగిన ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ప్రావిడెంట్ ఫండ్ హయ్యర్ పెన్షన్ విషయంలో ఆర్టీసీ యాజమాన్యం రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ కు లేఖ రాయడాన్ని అభినందించిందని.ఆ మేరకు సమావేశం ఆర్టీసీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపే తీర్మాణం ఆమోదించిందని వారు పేర్కొన్నారు.

శుక్రవారం వీరాంజనేయులు,వివిఎస్ రావు లు రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయాలను తెలియజేస్తూ ఆర్టీసీ కార్మికుల హయ్యర్ పెన్షన్ అమలు లో వస్తున్న సమస్యల పరిష్కారం కోసం ఎస్ డబ్ల్యూ ఎఫ్ గా నిరంతర పోరాటం చేస్తున్న విషయం ఆర్టీసీ కార్మికులందరికీ తెలిసిందే అన్నారు.అందులో భాగంగానే 2024 అక్టోబర్ 7 న ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహించడమే కాక,ఆర్టీసీ కార్మికోద్యమ చరిత్రలో లేని విధంగా రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనరేట్ (ఆర్ పి ఎఫ్ సి) అధికారులతో జాయింట్ మీటింగ్ జరిపామన్నారు.ఆర్టీసీ ఉద్యోగుల హయ్యర్ పెన్షన్ అమలు కోసం జరిపిన మొత్తం కృషికి ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) సెంట్రల్ బోర్డ్ అఫ్ ట్రస్టీ,సిఐటియు జాతీయ కార్యదర్శి కామ్రేడ్ ఆర్.కరుమలయన్ సహాయపడ్డారని,సమావేశం ఆయనకు,సిఐటియు కేంద్ర కమిటీకి ధన్యవాదములు తెలియజేసిందని వారు పేర్కొన్నారు.

రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ తో చర్చల అనంతరం 7373 మంది కార్మికులకు ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ (ఈపీఎస్) కోసం చేసిన అదనపు రికవరీ లను తిరిగి వారి ఖాతాలకు ఇప్పించేందుకు ఆర్టీసీ యాజమాన్యం నుండి 10 సంవత్సరాలు గా ఎటువంటి ప్రయత్నం జరగలేదని,ఇప్పుడైనా రీజినల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ కు లేఖ రాసి,ఆర్టీసీ ప్రావిడెంట్ ఫండ్ ట్రస్ట్ ద్వారా ఒత్తిడి తీసుకు రావాలని కోరుతూ తెలంగాణ ఆర్టీసీ చీఫ్ పర్సనల్ మేనేజర్ కు ఎస్ డబ్ల్యూ ఎఫ్ గా వినతిపత్రం ఇచ్చామన్నారు.స్పందించిన యాజమాన్యం ఆ మేరకు రీజినల్ ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్ కు లేఖ రాసినట్లు సమాచారం తెలిసిందన్నారు.ఆలస్యంగా నైనా 7373 మంది కి ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ నుండి రావలిసిన డబ్బులు ఇప్పించేందుకు కృషి చేస్తున్న ఆర్టీసీ యాజమాన్యం కు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ధన్యవాదములు తెలియజేస్తుందని తెలిపారు.అలాగే ప్రావిడెంట్ ఫండ్ కేవైసీ లో అనేక మంది కార్మికులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారం కోసం కూడా ప్రావిడెంట్ ఫండ్ ట్రస్ట్ ద్వారా కృషి చేసి ఆర్టీసీ కార్మికులకు యాజమాన్యం సహకరించాలని సమావేశం కోరిందని వీరాంజనేయులు,వి.ఎస్.రావులు పేర్కొన్నారు.

**టిమ్స్ సాఫ్ట్ వేర్‌లో మార్పులు చేసి ఉద్యోగ భద్రత కల్పించండి.**

తెలంగాణ ఆర్టీసీలో మహిళా ప్రయాణికులకు ఉచిత బస్ ప్రయాణం స్కీం "మహాలక్ష్మి" పథకం అమలు నేపథ్యంలో ఆర్టీసీ కండక్టర్లు ఎదుర్కొంటున్న 11 రకాల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ 2023 డిసెంబర్ 30 వ, తేదీన ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కమిటీ తరఫున యాజమాన్యానికి వినతిపత్రం ఇచ్చినా,నేటికీ ఆ సమస్యలు పూర్తిగా పరిష్కరించక పోవడాన్ని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం తప్పు పట్టిందని,యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా నెలకు 10 మంది కండక్టర్ లు ఉద్యోగం కోల్పోతున్నారని సమావేశం ఆందోళన వ్యక్తం చేసిందని, తక్షణమే టిమ్స్ యంత్రాలలోని సాఫ్ట్ వేర్ లో అవసరమయిన మార్పులు చేయాలని,జీరో టికెట్ ఇచ్చిన తర్వాత కాన్సిల్ చేయక పోతే, పెయిడ్ టికెట్ బటన్ నొక్కినా జీరో టికెట్ వస్తుండడాన్ని మార్చి,జీరో టికెట్ క్యాన్సిల్ చేయకుండానే పెయిడ్ టికెట్ వచ్చే విధంగా టిమ్ యంత్రాలలో మార్పులు చేయాలని,అంతరాష్ట్ర సర్వీస్ లలో బోర్డర్ దాటిన తర్వాత జీరో టికెట్ రాకుండా సాఫ్ట్ వేర్ లో తక్షణమే మార్పులు చేసి మహాలక్ష్మి పథకం వల్ల ఉద్యోగం కోల్పోకుండా చూడాలని సమావేశం డిమాండ్ చేసిందన్నారు.

బ్రీత్ ఎనలైజర్స్ టెస్ట్ ల విషయం లో చట్టం లో ఉన్న 30 మి.గ్రా/100 మి.లీ ప్రమాణం ఆర్టీసీ లో అమలు చేయాలని 2019 నుండి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ గా అనేక మార్లు వినతిపత్రాలు ఇచ్చామన్నారు.అయితే

2017 లో ఎపిఎస్ ఆర్టీసీ లో చేసిన అధ్యయనం ప్రాతిపదికన ఇచ్చిన సర్క్యులర్ లోని అంశాలను తెలంగాణ ఆర్టీసీలో కూడా అమలు చేయాలని ఎస్ డబ్ల్యూ ఎఫ్ కోరిందని,స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నిరంతర ప్రయత్నం ఫలితంగా చట్ట ప్రకారం 30మి.గ్రా/100 మి.లీ ను అమలు చేయాలని యాజమాన్యం మౌఖిక ఆదేశాలు ఇచ్చి అమలు చేయడం సంతోషమే అయినా,రాత పూర్వకంగా ఇవ్వనందున ఇంతకు ముందు ఇదే రకమైన కేసులలో సస్పెండ్ అయి ఉన్న వారికి ఉద్యోగం ఇవ్వకుండా రిమూవల్ చేస్తున్నారని సమావేశం ఆందోళన వ్యక్తం చేసిందని వి ఎస్ రావు,వీరాంజనేయులు పేర్కొన్నారు.బ్రీత్ ఎనలైజర్స్ విషయం లో చట్టం అమలు చేస్తూ వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని,కొత్తవి,నాణ్యమైన బ్రీత్ ఎనలైజర్స్ ను కొని తప్పుడు రిపోర్ట్ లతో ఆర్టీసీలో ఎవరూ ఉద్యోగం కోల్పోకుండా చూడాలని ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆర్టీసీ యాజమాన్యాని కోరుతున్నదని వారు తెలిపారు.అలాగే డ్యూటీ కి పోయే ముందే టెస్ట్ చేసినట్లయితే సంస్థ ప్రతిష్ట దెబ్బతినదని,కార్మికులు కూడా ఉద్యోగం కోల్పోయే పరిస్థితి ఉండదని,యాజమాన్యం ఆ వైపు గా ఆలోచించాలని సమావేశం అభిప్రాయ పడిందన్నారు.

ఆర్టీసీ కార్మికులలో వివిధ సమస్యల పై అవగాహన కల్పించి, పోరాటాలకు సన్నద్ధం చేసేందుకు గాను కరపత్రాలను ముద్రించి పంచాలని రాష్ట్ర కమిటీ చేసిన నిర్ణయం సత్ఫలితాలు ఇస్తున్నదని,నెల రోజుల కాలంలో మూడు కరపత్రాలు విడుదల చేశామని విస్తృతంగా కార్మికుల్లో కరపత్రాల ప్రచారం నిర్వహించామని,ప్రతి వారం ఒక సమస్య పై కరపత్రం తీసుకొని రావాలని సమావేశం నిర్ణయించిందన్నారు.అంతే కాక కార్మికులలో ధైర్యం కల్పించేందుకు నేరుగా కార్మికులను కలుసుకొంటున్నామని,ఈ కార్యక్రమాన్ని ఇక ముందు కూడా కొనసాగించాలని సమావేశం నిర్ణయించిందని వీరాంజనేయులు వీ ఎస్ రావు లు ప్రకటించారు.

# ఇన్ఫార్మర్లు అనే నెపంతో ఇద్దరును హత్యచేసిన మావోయిస్టులు

భద్రాచలం, నవంబర్ 22 ( వాయిస్ టు డే ) భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ పరిధి లోని వాజేడు పెనుగోలు కాలనీ లో ఇద్దరు వ్యక్తులను గురువారం అర్ధరాత్రి మావోయిస్టులు హత్య చేశారు. ఈ ఇద్దరూ పోలీసులకు తమ సమాచారం ను చేరవేస్తూ ఇన్ఫార్మర్లు గా వ్యవహరిస్తున్నందునే హత్య చేసినట్లు మావోయిస్టులు పేర్కొన్నారు. హత్య చేయబడిన ఇద్దరు లో ఉఇక రమేష్ (32) అనే వ్యక్తి పేరూరు పంచాయతీ కార్యదర్శి పనిచేస్తున్నారు. అతని సోదరుడు అర్జున్ (36) ను కూడా మావోయిస్టులు హత్య చేశారు. ఈ ఘటన తో మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని పెనుగోలు కాలనీలో మావోయిస్టులు అలజడి సృష్టించారు. పోలీసులకు ఇన్ఫర్మర్లు గా పని చేస్తున్నారనే నేపంతో ఇద్దరు గిరిజనులను గొడ్డలితో నరికి చంపారు. సుమారు రాత్రి 11.30 సమయం లో సాయుధులైన ఆరుగురు మావోయి స్టులు రెండు గ్రూపులుగా విడిపోయి ఇద్దరినీ ఒకే సమయంలో గొడ్డలితో నరికి చంపారు. దీంతో అర్జున్ అక్కడికక్కడే చనిపోగా,




కొనఊపి రితో ఉన్న రమేష్ ను కుటుంబ సభ్యులు 108 సహాయంతో ఏటూరు నాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. ప్రాథేయపడి నా వదిలిపెట్టలేదు ..

తమను వదిలి పెట్టాలని రమేష్ భార్య రాంబాయి, అర్జున్ భార్య సావిత్రి మావోయిస్టులను ప్రాథేయపడినా వదల్లేదని తెలుస్తోంది. అడ్డం వచ్చిన వారిని పక్కకు నెట్టేసి గొడ్డలితో తలపై మోది హతమార్చారని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి తప్పు చేయకపోయినా మావోయిస్టులు ఇంతటి ఘాతుకానికి పాల్పడడంతో మా కుటుం బాలు వీధినపడ్డాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృతి చెందిన ఇద్దరు వ్యక్తులకు ఒక్కొక్కరికి ముగ్గురు పిల్లలున్నారు. ఈ ఘటనతో పెనుగోలు కాలనీ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తాము హత్య చేసిన ఇద్దరు వ్యక్తులు గత కొన్నేళ్లుగా పోలీసులకు ఇన్ఫార్ మర్లు గా పనిచేస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

వెంకటాపురం – వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత ఒక ప్రకటనలో తెలిపారు. రమేశ్ గ్రామం లో ఉంటూ అడవికి షికారు పేరుతో, చేపల వేట, పేరుతో అడవుల్లోకి వెళ్లి మావోయిస్టుల సమాచారం సేకరిస్తూ పోలీసులకు చెప్పుతున్నాడని శాంత ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పద్ధతులు మార్చుకోవాలని ఎన్ని సార్లు హెచ్చరించినా వినడంలేదని తెలిపారు. అందుకే ఉయిక రమేష్ ను ఖతం చేస్తున్నాం అని శాంత ఆ ప్రకటనలో వివరించారు.



## రేషన్ బియ్యం బలవర్ధకం

### ఏజిపిఓ రంగ ప్రసాద్

### రేషన్ బియ్యం లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం

రాజమండ్రి, నవంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి) రేషన్ బియ్యం బలవర్ధకమైన ఆహారమని కెర్నల్స్ వంటి పోషకాలు ఉంటాయని, భోజనంతో పిండి వంటలు కూడా వండుకుని తినడం వల్ల అందులోని పోషకాలు సమృద్ధిగా అందుతాయని రాజమహేంద్రవరం డివిజన్ అసిస్టెంట్ గ్రైన్ పర్చేజింగ్ ఆఫీసర్ (ఏజిపిఓ) రంగ ప్రసాద్ రేషన్ బియ్యం లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రసాద్ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక అన్నపూర్ణమ్మ పేటలో రేషన్ బియ్యం లబ్ధిదారులకు బియ్యం వినియోగం పట్ల కలిగే ఆరోగ్యవంతమైన ప్రయోజనాలను రేషన్ బియ్యం లబ్ధిదారులకు మండల సప్లై అధికారి ఎం.నాగలక్ష్మి తో కలసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యం లో కెర్నల్స్ వంటి పోషకాలు ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కు అందించే రేషన్ బియ్యం బలవద్దకమైన ఆహారమని అన్నారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం అర్బన్ ప్రాంతంలోని అన్నపూర్ణమ్మపేటలో స్థానికంగా వున్న ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. రేషన్ బియ్యం లబ్ధిదారుల్లో కొంతమంది ఈ బియ్యం లోని పోషక విలువుల ఆవశ్యకత గురించి తెలియక, వీటిని దళారులకు తక్కువ ధరకి విక్రయిస్తున్నారని తెలిపారు. అందువల్ల పోషకాల పరంగా లబ్ధిదారులైన ప్రజలు చాలా నష్టపోతున్నారన్నారు. అందువల్ల రేషన్ బియ్యం వినియోగం వల్ల వచ్చే ఉపయోగాలను ప్రజలకు తెలియజేసేందుకు ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజల దగ్గర నుంచి దళారులు ఎవరైనా బియ్యం కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తే వారి సమాచారాన్ని సివిల్ సప్లై అధికారులకు తెలియజేయాలని ఈసందర్భంగా ఏజిపిఓ రంగ ప్రసాద్ పేర్కొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధుల కింద చెక్కులు పంపిణీ ప్రభుత్వ సలహాదారులు

కామారెడ్డి వైస్ టుడే నవంబర్ 22 : కామారెడ్డి నియోజకవర్గం పట్టణము లోని విద్యానగర్ కు చెందిన ప్రియ శైలేష్ కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 60 వెలు 56 వెలు రెండు చెక్కులు వారికి పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, కౌన్సిలర్ అన్వర్ అహిమద్, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అధ్యక్షులు పంపరి లక్ష్మన్ పాల్గొన్నారు.

## హైవేలపై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ

### జిల్లాఎస్పీ నరసింహ కిషోర్..

### జిల్లాలోని యాక్సిడెంట్స్ పాయింట్లు పరిశీలించిన ఎస్పీ ..



రాజమహేంద్రవరం, నవంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి) జిల్లాలోని హైవేలపై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ తెలిపారు. జిల్లాలోనీ హైవేపై యాక్సిడెంట్స్, నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణతో ఎస్పీ నేరుగా రంగంలోకి దిగి జిల్లాలో ముఖ్యమైన హైవే ట్రాఫిక్ జంక్షన్లలో సీసీ కెమెరాలు, స్పీడ్ కంట్రోల్ ట్రాఫిక్ బోర్డ లు, సరైన లైటింగ్ ఏర్పాట్లకు సంబంధించి పరిశీలన చేసి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా పోలీసు అధికారులతో కలిసి ట్రాఫిక్ జంక్షన్ల పరిశీలించారు. జిల్లాలోని వివిధ హైవే పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న ముఖ్యమైన ట్రాఫిక్ జంక్షన్లు మొరంపూడి, పిడింగొయ్యి, జేఎన్ రోడ్, ఏవి అప్పారావు రోడ్ మరియు లాలాచెరువు పాయింట్లను జిల్లా ఎస్పీ పరిశీలించారు. యాక్సిడెంట్స్, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు, స్పీడ్ కంట్రోల్ ట్రాఫిక్ బోర్డ్స్ మరియు సరైన లైటింగ్ ఏర్పాటు చెయ్యాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో హైవేపై యాక్సిడెంట్స్ నియంత్రణకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేశామని, దాని ప్రకారం తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో రహదారి భద్రత పై ప్రజలకు, విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ప్రతిరోజు నిర్వహిస్తున్నామని అన్నారు. ఎస్ పి వెంట ఎస్ బి ఇన్స్పెక్టర్ అనుసూరి శ్రీనివాసరావు , బొమ్మూరు ఇన్స్పెక్టర్ కాశీ విశ్వనాథ్, సోషల్ మీడియా అండ్ సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ జి. ఉమామహేశ్వరరావు,ఇన్స్పెక్టర్ (ట్రాఫిక్-1) నబి, ఇన్స్పెక్టర్ (ట్రాఫిక్-2) చింతా సూరిబాబు, సబ్ ఇన్స్పెక్టర్( ఐటి కోర్) అయ్యప్ప రెడ్డి పాల్గొన్నారు.

## భారీ సత్యసాయి బాబా చిత్రం వేసిన రామకోటి రామరాజు

### నల్లని ఉలువలతో అద్భుత సాయిబాబా

### 99వ జయంతి సందర్భంగా ప్రత్యేక చిత్రం ఆవిష్కరణ




వాయిస్ టుడే నవంబర్ 22( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా గజ్వేల్ శనివారం నాడు జరిగే సత్యసాయి బాబా 99వ జయంతిని పురస్కరించుకొని వినూతన ఆలోచనతో నల్లని ఉలువలను ఉపయోగించి 4రోజులు శ్రమించి భారీ సత్యసాయి బాబా చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి భక్తిని చాటుకున్నాడు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సత్యసాయి బాబా చిత్రాన్ని వినూతనంగా చిత్రించి సత్యసాయి మందిరానికి అందిస్తున్నానని తెలిపారు. గత 30 సంవత్సరాల నుండి భగవంతుని చిత్రాలను ఎన్నో రకాలుగా ఎన్నో ఎన్నో చిత్రించానన్నాడు. భగవంతునికి మించిన సేవా మరొకటిలేదన్నారు. భగవంతుని కరుణ కటాక్షాలు ఉంటే ప్రపంచంలో సాధించనిది ఏది లేదన్నారు.గత సారి నానాలతోనూ, బియ్యంతోనూ, నవధాన్యాలతోనూ, అవాలతోనూ, సునేర్లతోనూ, అద్భుతంగా చిత్రించాను. అద్భుతంగా ఉందని భక్తులు చూసి తరించారు.

## హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కంది తిరుపతిరెడ్డి నియామకం

### చిగురుమామిడి మండలం నుండి ముగ్గురికి డైరెక్టర్లుగా అవకాశం..

### పేద రైతు బిడ్డకు చైర్మన్‌గా అవకాశం రావడం పట్ల పెద్ద ఎత్తున అభినందనలు..




చిగురుమామిడి (వాయిస్ టుడే): సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, సుందరగిరి గ్రామానికి చెందిన కంది తిరుపతిరెడ్డిని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల చిగురుమామిడి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వైస్ చైర్మన్ గా హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, తోటపల్లి గ్రామానికి చెందిన బంక చందు ను నియమించారు. చిగురుమామిడి మండలం నుండి ఓరుగంటి భారతిదేవి (సుందరగిరి), మహమ్మద్ కుతుబుద్దీన్ (ముదిమాణిక్యం), బొడిగే పరశురాములు (ఇందుర్తి)లకు డైరెక్టర్లుగా అవకాశం కల్పించారు. 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ఉంటు ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్న కంది తిరుపతి రెడ్డి సేవలను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంత్రి పొన్నం ప్రభాకర్ కు చిగురుమామిడి మండలం నుండి అత్యధిక మెజారిటీని ఇవ్వడంలో కంది తిరుపతి రెడ్డి కృషి మరువలేనిదని చెప్పవచ్చు. హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ప్రతిసారి హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన వారికే ఆనవాయితీగా ఇచ్చేవారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు నమ్మినబంటుగా ఉంటు, మంత్రి గెలుపులో క్రియాశీలక పాత్ర పోషించిన చిగురుమామిడి మండలానికి చెందిన కంది తిరుపతి రెడ్డికి ఇవ్వడం పట్ల సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. కంది తిరుపతిరెడ్డి నెహ్రూ యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా గ్రామస్థాయిలో పనిచేసి, కాంగ్రెస్ పార్టీ ప్రచార దళ్ కన్వీనర్ గా, యువజన కాంగ్రెస్ నాయకుడిగా సైతం పని చేశారు. సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా ఆలయ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేసి భక్తుల మన్నలను పొందారు. గ్రామపంచాయతీలో వార్డు మెంబర్ గా గ్రామఅభివృద్ధికి పాటుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో ప్రతిపక్షంలోనూ 6 సంవత్సరాలుగా మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు చిగురుమామిడి మండలంలో పార్టీ శ్రేణులకు తిరుపతి రెడ్డి ఎల్లవేళలా అండగా ఉంటూ కష్టనష్టాల్లో తోడుగా నిలిచారు. పార్టీ నియమాలకు కట్టుబడి ఉండి, క్రమశిక్షణ కలిగిన సీనియర్ కార్యకర్తగా కంది తిరుపతిరెడ్డి వ్యవహరించారు. కంది తిరుపతిరెడ్డి పార్టీకి చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం ఆయనకు హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చింది. చిగురుమామిడి మండలానికి చెందిన ఒక పేద రైతు బిడ్డకు హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ రావడం పట్ల కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తనను నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. వ్యవసాయ మార్కెట్లో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా, రైతుల అభివృద్ధికి రైతుల పక్షాన నిలబడతానని తిరుపతిరెడ్డి తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని తిరుపతిరెడ్డి తెలిపారు.




## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

### మాజీ ఎంపీపీ పాండు గౌడ్

వాయిస్ టుడే నవంబర్ 22( సిద్దిపేట జిల్లా ప్రతినిధి) సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో బుధవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది.పాములపర్తి గ్రామానికి చెందిన బోదునపు నర్సింలు కు 18000 రూపాయల చెక్కును అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్ వారితో పాటు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్,జుట్టు సుధాకర్,మ్యాకల శ్రీనివాస్,బోయిని లక్ష్మణ్,పిట్ల రాము,కృష్ణ, స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో పోలీస్ సిబ్బంది సంక్షేమ దివాస్

ఏలూరు, నవంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): పోలీసు సిబ్బంది శాఖాపరమైన సమస్యలపై పోలీస్ సిబ్బంది సంక్షేమ దివాస్ ను ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. జిల్లాలో ఉన్న వివిధ పోలీస్ స్టేషన్ లు మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, ఏ.అర్ సిబ్బంది, హోమ్ గార్డ్స్ వారి సమస్యలు ఎస్పీ కి తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలిసికొని వాటిపై సత్వరమే తగిన పరిష్కార చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులకు ఎస్పీ ఈ సందర్భంగా ఆదేశించారు.



# పంటల బీమా ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వినతి

ఏలూరు, నవంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి) రబీ పంటల బీమా ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని, బీమా ప్రీమియం పేరుతో రైతులపై భారం వేయవద్దని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఏలూరు జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ భాషా కు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు,జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ రబీ పంటల బీమా ప్రీమియం రైతులే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం వలన సన్న చిన్న కారు రైతులు, పేద రైతులు,కౌలు రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.



గత ప్రభుత్వ కాలంలో ఉచిత పంటల బీమా పథకం అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వమే ప్రీమియం చెల్లించిందని గుర్తు చేశారు. అదే తరహాలో బీమా ప్రీమియం ప్రస్తుత రబీ పంట కాలంలో కూడా చెల్లించాలని కోరారు. రైతులు కష్టపడి పంటలకు కనీస ధరలు రాక నష్టపోతున్న ఈ తరుణంలో రైతులను అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉందన్నారు. ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు పంటల బీమా పథకం అప్పగించడం వలన బీమా ప్రీమియం పేరుతో కంపెనీలు లాభాలు గడిస్తున్నాయని, రైతులకు మాత్రం బీమా పరిహారాలు అందడం లేదన్నారు. అందుకు సమగ్ర పంటల బీమా పథకం తీసుకువచ్చి ప్రభుత్వమే ఇన్సూరెన్స్ కంపెనీ నడిపి బీమా పరిహారాలు అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. అన్ని పంటలకు పంటల బీమా పథకం అమలు జరిగేలా సమగ్ర పంటల బీమా పథకం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. పెట్టుబడి పెట్టి నష్టపోతున్న కౌలు రైతులకే పంటల బీమా పరిహారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్క పోలీస్ అరగంట వ్యాయామం చేస్తే ఆరోగ్యం

### ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్

### జిల్లా పోలీసు స్పోర్ట్స్ మీట్స్ ప్రారంభించిన ఎస్పీ

ఏలూరు, నవంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రతి పోలీస్ అరగంట వ్యాయామం చేసినట్లయితే ఎంతో ఆరోగ్యంగా చలాకీగా ఉంటారని, విధి నిర్వహణలో సైతం చురుగ్గా ఉంటారని జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ పేర్కొన్నారు. ఏలూరు జిల్లా పోలీస్ స్పోర్ట్స్ మీట్ ను ఏలూరు జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఎస్పీ శుక్రవారం ప్రారంభించారు.ముందుగా జిల్లా ఎస్పీ కి ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. ఎస్పీ బెలూన్ లను ఎగర వేసి జిల్లా స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఎస్పీగా పదవీ బాధ్యతలను స్వీకరించిన నేపథ్యంలో ఈ స్పోర్ట్స్ మీట్ ప్రథమమని అన్నారు. నేషనల్ పోలీస్ అకాడమీలో ట్రైనింగ్ లో ఉన్న సమయంలో ఎంతో సమయం ప్రాక్టీస్ చేయడానికి ఉపయోగించే వారమని గుర్తు చేసుకున్నారు. ప్రజా క్షేత్రం శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఉద్యోగ నిర్వహణలో పనిచేస్తున్న కూడా అతి తక్కువ సమయంలో ప్రాక్టీస్ చేసి కవాతు ను చక్కగా నిర్వహించినందుకు ప్రతి ఒక్కరిని ఎస్పీ అభినందించారు. నిత్యం ఉద్యోగ నిర్వహణలో అలుపెరుగని అధికారులు అందరూ స్పోర్ట్ మీట్ ను నిర్వహిస్తే ఆరోగ్యంగా మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారని హితవు పలికారు. ఎప్పుడైతే పోలీసు అధికారులు శారీరకంగా సిబ్బంది ఆరోగ్యంగా దృఢంగా ఉంటే ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తారని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా యువహెూ కార్యక్రమాన్ని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు స్పోర్ట్స్ లో ప్రోత్సాహాన్ని కలిగించాలనే ముఖ్య ఉద్దేశ్యముతో స్పోర్ట్స్ నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు, ఏఆర్ అదనపు ఎస్పీ ఎన్ ఎస్ ఎస్ శేఖర్, ఏ ఆర్ డి ఎస్ పి శ్రీహరి,ఎస్.బి ఇన్స్పెక్టర్ లు మల్లేశ్వర రావు, అది ప్రసాద్,ఆర్ఐ పవన్ కుమార్, ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, 3 టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, గణపవరం ఇన్స్పెక్టర్ ఎం సుభాష్, నూజివీడు ఇన్స్పెక్టర్ సత్య శ్రీనివాస్,జిలుగుమిల్లి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు,ఏలూరు, జంగారెడ్డిగూడెం, పోలవరం మరియు నూజివీడు సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాన్సువాడలో శ్రీ చైతన్య విద్యాసంస్థకు అనుమతి ఇవ్వకూడదు

### PDSU(S) - TSP సంఘాల డిమాండ్



కామారెడ్డి వాయిస్ టుడే నవంబర్ 22 : కామారెడ్డి జిల్లా బాన్స్ వాడ పట్టణం లోని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(స్టూడెంట్) PDSU(S)- తెలంగాణ విద్యార్థి పరిషత్ TSP సంఘాల ఆధ్వర్యంలో స్థానిక బాన్స్ వాడ పట్టణం లో శ్రీ చైతన్య విద్యాసంస్థకు అనుమతిని ఇవ్వొద్దని DEO రాజు సార్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా PDSUS జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్ రాజ్ TSP జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ లు మాట్లాడుతూ స్థానిక బాన్స్ వాడ పట్టణం లోకి శ్రీ చైతన్య విద్యాసంస్థకు అనుమతిని నిరకరించాలని, ఎందుకంటే ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థలాల్లో అనేకమంది విద్యార్థులు అక్కడి సిబ్బంది వేధింపుల వల్ల ఫీజుల వేధింపుల మూలంగా ప్రాణాలు కోల్పోతున్నారు. అలాగే ఇక్కడ బాన్స్ వాడ లో చాలా మంది విద్యార్థులు రైతు కుటుంబాలకు చెందినవారే ఉంటారు.ఇక్కడ అందరూ వారి యొక్క పంటలపైనే వారి జీవన ఆధారాలు ఉంటాయి. ఇప్పుడు ఈ విద్యాసంస్థ ఇక్కడికి వస్తే లక్షల్లో ఫీజులు కట్టలేక అటు తల్లితండ్రులు ఇటు పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడినట్లే అవుతుంది. కాబట్టి ఈ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టకూడదని ఈ సందర్భంగా DEOకి విజ్ఞప్తి చేయడం జరిగింది. కాదని అనుమతి ఇస్తే మా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎంతటి పెద్ద పెద్ద ఆందోళన కార్యక్రమాలకైన వెనకాడబోమని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో PDSUS నాయకులు విట్టల్ పాల్గొనడం జరిగింది.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో వాయిస్ టుడే నవంబర్ 22: ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో అన్ని ఏరియాలలో ఉన్న సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంత వాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఆయుర్వేద వైద్య వైద్య శిబిరాలను నిర్వహిస్తుంది. “మాత రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద” హైదరాబాద్ వారి సౌజన్యంతో కొత్తగూడెం ఏరియాలో ఉచిత ఆయుర్వేద శిబిరాన్ని తేదీ:23.11.2024 న శనివారంఉదయం: 9.30 నుండి మధ్యాహ్నం 1.00 వరకు రుద్రంపూర్ సేవా సెంటర్ నందు, ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడునని కొత్తగూడెం జనరల్ మేనేజర్, ఎం.షాలెం రాజు ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాదుకు చెందిన డాక్టర్ విశ్వనాథ మహర్షి ఫోన్ నెంబర్ 9849574706 చే ఈ ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపు నిర్వహించబడనని డాక్టర్ ఉచిత వైద్య పరీక్ష నిర్వహించి తగిన ఆయుర్వేద మందులను ఎటువంటి లాభపక్ష లేకుండా తగు మూల్యంతో ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేశారు. డెంగ్యూ, వైరల్, ఫీవర్, బిపి, మధుమేహం, చర్మవ్యాధులు, క్యాన్సర్, ఎయిడ్స్, దీర్ఘకాలిక వ్యాధులన్నిటి నుండి ఎలా కాపాడుకోవాలో పాటించవలసిన పద్ధతులు సూచనలు, సలహాలు ఇస్తారని తెలియజేశారు. కావున కొత్తగూడెం పరిసర ప్రజలు కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఈ ఉచిత ఆయుర్వేద శిబిరంలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలెం రాజు కోరారు.



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
22 Nov 2024 - Page 10

**అండదండగా నిలిచిన హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్**

కామారెడ్డి వాస్ టుడే నవంబర్ 21: పిల్లలను పెంచి పెద్ద చేస్తే వృద్ధాప్యంలో తోడుగా అండగా నిలుస్తారని భావించిన ఓ వృద్ధురాలకు సొంత పిల్లలే ప్రభుత్వాసుపత్రిలో చేర్పించి పత్తా లేకుండా పోయిన ఘటన కామారెడ్డి జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం కొత్తపల్లికి చెందిన గీకూరి సాయవ్వకు ఇద్దరు కుమారులు ఒక కూతురు కాగా ఒక కుమారుడు మృతి చెందాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా కొత్తపల్లి మండల కేంద్రంలో ఆస్తులన్నీ అమ్ముకొని పదేళ్లుగా కామారెడ్డి లో నివాసం ఉంటున్నారు. సాయవ్వకు కొడుకు వెంకటేష్, కోడలు, కూతురు ఉన్నారు.ఈనెల 18న సాయవ్వ కిందపడి పోవడంతో చేయి విరిగింది. సాయవ్వ ను ఆమె కూతురు జిల్లా ఆస్పత్రిలో చేర్పించి వెళ్లిపోయింది. నాలుగు రోజులుగా ఆమె కోసం ఆసుపత్రికి ఎవరు రావడం లేదు. కొడుకు కూతురుకు ఫోన్ చేస్తే స్పందించడం లేదు. దీంతో ఆస్పత్రి వైద్య సిబ్బంది పోలీస్ కానిస్టేబుల్ లక్ష్మణ్ ఆ వృద్ధురాలికి సేవలందిస్తున్నారు. అందరూ ఉండి అనాధగా ఆ అవ్వ ఇతరుల సేవలను పొందుతుంది. సాయమ్మ కూడా పెట్టిన ఆస్తులను మాత్రం అనుభవిస్తున్న కొడుకు కోడలు కూతురు బాగోగు లను మాత్రం చూడడం లేదు.

## స్పందించిన అధికారులు

కామారెడ్డి వాచ్ టుడే నవంబర్ 22 : వాయిస్ టుడే వార్తకు స్పందించి వృద్ధురాలు కొడుకు వెంకటేష్ వచ్చినాడు కూతురు సరోజినీ ఇంటికి తాళం వేసి పరారీలో ఉంది న్యాయశాఖ సంస్థ కూడా వచ్చి మరియు ఎమ్మార్వో వచ్చి వివరాలు అడిగి తెలుసుకుని వెళ్ళినారు







## యూనివర్సిటీ ఫార్మేషన్ డే ఘనంగా వేడుకలు

కామారెడ్డి వాయిస్ టుడే నవంబర్ 22: కామారెడ్డి జిల్లా పీవీ నరసింహారావు డైరీ టెక్నాలజీ కాలేజీలో యూనివర్సిటీ ఫార్మేషన్ డే ఘనంగా జరుపుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మన కళాశాల అసోసియేటింగ్ అయినటువంటి శ్రీ కె ఎస్ ఉమాపతి సార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరపడం జరిగింది.




## ఆశా వర్కర్లకు పని భారాన్ని తగ్గించాలి

### ప్రభుత్వం ఇస్తానన్న 18 వేల రూపాయలు ఇవ్వాలి

### తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 22: ఆశా ముఖ్యకార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు పూనం ఝాన్సీ అధ్యక్షతన జరిగిన సభలో ఆశాల రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.విఅప్పారావు సీఐటీయూ జిల్లా కోశాధికారి జి. పద్మ మాట్లాడుతూ ప్రభుత్వం ఆశాలకు 18వేలా జీతం ఇస్తానని చెప్పి హామీ ఇచ్చారని 11నెలలు కావస్తున్నా అమలు చేయక పోగా మరింత పనిబారాన్ని మోపారని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఉదయం 7 గంటల నుండి గ్రామాలలో పెవర్ సర్వేలు 10:00 నుండి పిహెచ్ డ్యూటీలు డెలివరీ పేషెంట్లు డెలివరీ అయ్యేదాకా తెల్లవార్లు రెండు రోజులైనా మూడు రోజులైనా పేషంట్లతోటే ఉండ వలసి వస్తుందని కనీసం రెస్టు రూములు కూడా హాస్పటల్లో ఈ ప్రభుత్వం కల్పించట్లేదని అన్నారు. 20 సంవత్సరాలుగా ప్రజ ల ఆరోగ్య రక్షణ కోసం నిరంతరం ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచే స్తున్న ఆశల శ్రమను ప్రభుత్వం గుర్తించట్లేదని పారితోషకం లేని అనేక పనులు చేయించడం సర్వేలు చేయించడం పని భారం మోపడం సరికాదని అన్నారు. ప్రతి పనికి పారితోషకం ఇవ్వాలని అన్నారు జాబ్ చార్టులో ఉన్న పనులు మాత్రమే చేస్తాం జాబ్ చార్ట్ లో లేని పనులు చేయించవద్దని అన్నారు. ఆశాలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఆశా లకు ఇస్తానన్నా 18000 వేలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత ఆదివారం పండగ పూట సెలవులు ఇవ్వాలని కనీస వేతనం 26.వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ జిల్లా కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి జయ రుక్మిణి భాగ్య కిరణ్మయి ఈశ్వరి రమణ శారద ఉష తారా దేవి సునీత తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలి

### అదనపు కలెక్టర్ వి.విక్టర్

కామారెడ్డి వాస్ టుడే నవంబర్ 22: శుక్రవారం తాడ్వాయి జిల్లా పరిషత్ హైస్కూల్ ను ఆయన సందర్శించారు. మధ్యాహ్నం భోజన పథకం క్రింద విద్యార్థులకు అందించే భోజనం శుభ్రంగా, నాణ్యతగా, రుచికరమైన భోజనం పెట్టాలని అన్నారు. బియ్యం, పప్పులు, కూరగాయలు ఒకటికి రెండు సార్లు కడగాలని తెలిపారు. వంట వండే సమయంలో ఏమైనా అందులో పడకుండా ఎప్పటికప్పుడు మూతలు పెట్టాలని, వంట తయారు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని వంటలు తయారు చేసే కుక్ లకు తెలిపారు. చేతులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకొని తయారుచేసే వంటకాలలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు భోజనం అందించే సమయానికి ముందు వార్డెన్ ఆ వంటకాన్ని రుచి చూడాలని తెలిపారు. ఆయన వెంట హెడ్ మాస్టర్ శ్రీనివాస్ ఉన్నారు.



## స్పెషల్ సబ్ జైలు సందర్శించిన న్యాయమూర్తి జి.భానుమతి



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 22: స్పెషల్ సబ్ జైలు భద్రాచలంను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి విచారణ ఖైదీల సమస్యలను వారికి కల్పిస్తున్న మౌలిక వసతులు, ఆహారం, ఆరోగ్యం తదితర అంశాలను గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. మహిళా ఖైదీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముద్దాయిలు శిక్ష అనంతరం జైలు నుండి బయటికి వెళ్లిన తర్వాత సత్ప్రవర్తన కలిగి ఉండి ఇతర నేరాలకు పాల్పడకుండా ఉండాలని అన్నారు. ఖైదీలు ఏదైనా కేసులలో బెయిల్ కోసం దరఖాస్తును ఇచ్చేటప్పుడు వారి ఆర్థిక పరిస్థితులను మరియు కేసు తీవ్రతను బట్టి ఉచిత న్యాయ న్యాయ సహాయంను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, స్పెషల్ సబ్ జైల్ సూపర్డెంట్ ఉపేందర్, న్యాయవాది మెండు రాజమల్లు, భద్రాచలం జైలు విస్టింగ్ లాయర్స్ బాసం శారద, జైలు క్లినిక్ మెంబర్స్ అడ్వకేట్స్ బండారు రమేష్, సంధ్య పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్లో సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 22: శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి అక్కడ పోలీస్ సిబ్బంది క్వార్టర్స్ కోసం కేటాయించిన స్థలాన్ని కూడా పరిశీలించారు.పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసులను పరిశీలించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని,ఏమైనా సందేహాలు తలెత్తితే ఉన్నతాధికారుల సలహాలతో న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ వాటిని పరిష్కరించే విధంగా పనిచేయాలని సూచించారు.రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న పోలీస్ స్టేషన్ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలని,గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టాలని సూచించారు.కోడిపందాలు,జూదం అలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు సిబ్బందిని వర్టికల్స్ వారీగా వారి పని సామర్థ్యాన్ని గురించి తెలుసుకున్నారు.ఎవరికి కేటాయించిన విధులను వారిని సక్రమంగా నిర్వర్తించాలని తెలియజేసారు.విధులపరంగా ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సిఐ కరుణాకర్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సైలు యాయాతి రాజు,శివరామకృష్ణ,దమ్మపేట ఎస్సై సై కిషోర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



## అయ్యప్ప పడిపూజ కార్యక్రమాలలో పాల్గొన్న, సబితా ఇంద్రారెడ్డి మరియు స్థానిక శాసనసభ్యుడు కాలే యాదయ్య

చేవెళ్ల..నవంబర్ 22(వాయిస్ టుడే)చేవెళ్ల మండలం రామన్నగూడెం గ్రామంలో దయాకర్ మరియు షాబాద్ మండలం సీతారాంపూర్ గ్రామంలో ఉప సర్పంచ్ కటిక సందీప్ ఏర్పాటుచేసిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో,మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి మరియు ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు.అనంతరం సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమలాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటిసి పట్నం అవినాశ్ రెడ్డి ప్రజలు, అయ్యప్ప స్వాములు ,భక్తులు పాల్గొన్నారు.

